సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/

గురువారం • 4 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 159 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

మేజర్ పోర్ట్సు క్రీడలు



విశాఖలోని పోర్టు స్టేడియంలో మేజర్ పోర్ట్స్ క్రీడల పోటీలు సందర్భంగా చెస్ పోటీల్లో పాల్గొన్న వివిధ పోర్టుల అధికారులు
- న్యూస్ లీడర్ / విశాఖపట్నం



హెచ్‌బీఎల్ అధికారులను ఎందుకు వదిలేశారు?

అత్యాచారం సెటిల్‌మెంట్‌లో వారిదే ప్రధాన పాత్ర

- కంపెనీ ఇన్‌చార్జి, హెచ్‌ఆర్‌పై కానరాని చర్యలు
- కేసును నీరు గార్చాలని చూస్తున్నారా ?
- దువ్వాడ సెజ్‌లో ఘటనపై అన్నీ అనుమానాలే

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ముక్కుపచ్చలారని మూగ గిరిజన బాలిక అత్యాచార కేసును బయటకు పొక్కకుండా చేయాలనుకున్న దువ్వాడ ఎస్‌ఈజెడ్‌లోని హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ వైజాగ్ యూనిట్ ఇన్‌ఛార్జి ఉమాపతి, హెచ్‌ఆర్ శ్రీనివాస్‌పై పోలీసులు ఇంకా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. ఒక రకంగా ఆలోచిస్తే కేసును నీరు గార్చే క్రమంలోనే వారి జోలికి వెళ్లడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత వరకు అత్యాచారం కేసు నిందితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన డ్రైవర్ సిహెచ్ విశ్వనాథం, బస్సు యజమాని అప్పలరాజు, సెక్యూరిటీ అధికారి సూర్యప్రకాశరావును మాత్రమే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. కానీ అత్యాచారానికి సంబంధించిన సెటిల్‌మెంట్ మొత్తం హెచ్‌బీఎల్ కంపెనీ పరిపాలనా విభాగంలోనే జరిగింది. లక్ష రూపాయలకు ఒప్పందం కుదిర్చిన హెచ్‌బీఎల్ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఆమె వద్ద నుంచి కమిషన్ రూపంలో పాతిక వేల రూపాయలు తీసుకుని న్యూ ఇయర్ పార్టీ చేసుకున్నారు. నిజానికి సెక్యూరిటీ అధికారి కంటే ఈ విషయంలో హెచ్‌బీఎల్ అధికారులదే ఎక్కువ పాత్ర అని తెలుస్తోంది. వారంతా కలిసి కేసును మాఫీ చేద్దామని చూసిన తరుణంలో ఘటనకు సంబంధించిన నిజాలను లీడర్ వెలుగులోనికి తీసుకొచ్చింది. తదుపరి సీపీ యోగానంద్ ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. కానీ అత్యాచార నిందితుడి తర్వాతి స్థానంలో ప్రధాన ముద్దాయిలుగా పరిగణించాల్సిన హెచ్‌బీఎల్ ప్లాంట్ ఇన్‌ఛార్జి, హెచ్‌ఆర్ మేనేజర్‌ను ముట్టుకోకపోవడం వెనుక ఉన్న కారణాలు ఏంటనేది తెలియాల్సి ఉంది. ఇకపోతే ముక్కు పచ్చలారని మూగ మైనర్ బాలికను తీసుకెళ్లి వీఎస్‌ఈజెడ్‌లో తోట పనికి పురమాయించిన కాంట్రాక్టర్ ఎవరు ? లోనికి ప్రవేశించేందుకు అవసరమైన గుర్తింపు కార్డు కోసం ఆమె ఏయే గుర్తింపు పత్రాలు సమర్పించింది ? అసలు ఆమె వయసు ఎంతనేది తెలియకుండానే అధికారులు పనిలోకి తీసుకున్నారా? ఇలా దువ్వాడ వీఎస్‌ఈజెడ్‌లో జరిగిన అత్యాచారం కేసులో అన్నీ సందేహాలే తలెత్తుతున్నాయి. అలాగే అక్కడ విధులకు హాజరవుతున్న మైనర్ బాలికకు కేవలం మూడు వేల రూపాయల వేతనం చెల్లిస్తున్నారని తెలుస్తోంది. అసలు అక్కడ పని చేసే ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు అందుతున్నాయా లేదా అనేది కూడా ఇక్కడ సందేహించాల్సిన విషయం. ఇకపోతే విధులకు వెళ్లే సమయంలో విధిగా గుర్తింపు కార్డు చూపించాలి. అలా ఆ మూగ బాలికకు గుర్తింపు కార్డు గనుక జారీ చేసి ఉంటే ఆధార్‌కార్డు వగైరా గుర్తింపు పత్రాలను తీసుకునే కార్డు మంజూరు చేస్తారు. మరి అలాంటప్పుడు అధికారులు ఆధార్‌కార్డులోని వయసు తదితరాలను చూడకుండానే ఎంట్రీ పాస్ ఇచ్చేశారా అనేది కూడా ప్రశ్నే. దీన్ని బట్టి చూస్తే కాంట్రాక్టరు, సెక్యూరిటీ అధికారితో పాటుగా హెచ్‌బీఎల్ అధికారుల మధ్య

మిగతా 2లో ▶

గంటా మారడా?

విద్యార్థులపై కక్ష కట్టినట్టు వ్యవహరిస్తున్న మంత్రి

ఆయన రాక కోసం ఎండలో పడిగాపులు కాసిన విద్యార్థినులు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావులో ఇక మార్పు వచ్చేటట్టు కనిపించడం లేదు. పనికిమాలిన కార్యక్రమాలకు పావు గంట ముందే హాజరయ్యే మంత్రి, విద్యార్థుల భాగస్వామ్యంతో జరిగే కార్యక్రమాలకు మాత్రం గంటల తరబడి ఆలస్యంగా హాజరవుతుంటారు. ఒక రకంగా

మిగతా 2లో ▶

తెలుగు భాష పరిరక్షణకు సీఎం ప్రకటన హర్షణీయం

లోక్‌నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

2018ను తెలుగు భాష పరిరక్షణ సంవత్సరంగా ప్రకటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని లోక్‌నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. నగరంలో లోక్‌నాయక్ ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజవాడలో జరిగిన పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు సూచన మేరకు సీఎం తెలుగు భాష పరిరక్షణకు ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. కొత్త సంవత్సరంలో సరికొత్త నిర్ణయాన్ని తీసుకోవటాన్ని

మిగతా 2లో ▶

ఈవోపై వేటుతో సరా !

దుర్గగుడిలో భైరవీపూజ చేశారట

- ఎవరి ప్రోద్బలంతో చేశారనేదే తెలియాలి
- ఇన్‌చార్జ్ ఈవోగా సింహాచలం ఈవో రామచంద్రమోహన్

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు నిర్వహించారన్న అభియోగంపై ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో సూర్యకుమారిపై బదిలీ వేటు వేస్తూ ఆ స్థానంలో ఇన్‌చార్జ్ ఈవోగా సింహాచలం ఈవో రామచంద్రమోహన్‌ను నియమిస్తూ ప్రభుత్వం అత్యవసర నిర్ణయం తీసుకున్నది. 2017

మిగతా 2లో ▶

వైసీపీ దొంగల పార్టీ

మంత్రి అయ్యన్నపాత్రుడు



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై దుష్ప్రచారమే ధ్యేయంగా జగన్ పాదయాత్ర జరుగుతోందని మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవాంర ఉదయం అరిలోవలో జరిగిన జన్మభూమి – మావూరు

మిగతా 2లో ▶

కత్తి కడితే సుత్తి మోగుతుంది

హైకోర్టు కన్నెర్రతో కోడి పందాలపై గుబులు



- టీడీపీ నాయకుల్లో ఆందోళన
- నిలబడలేని హెూం మంత్రి హామీ

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

హెూం మంత్రి చినరాజప్ప హామీతో యథేచ్ఛగా కోడి పందాలు నిర్వహిద్దామనుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు హైకోర్టు మొట్టికాయ వేసినట్టయ్యింది. కోడి పందాలు

మిగతా 2లో ▶

ముఖ్యమంత్రికి లేఖ రాస్తా

దుర్గగుడి వ్యవహారంపై స్వామి స్వరూపానందేంద్ర ప్రకటన

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



దుర్గ గుడిలో జరిగిన తాంత్రిక పూజలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తానని శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి త్వరలో పీఠాధిపతులు సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే దేవాలయాలపై ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై కోర్టులో కేసు వేస్తామన్నారు. దేవాలయ వ్యవస్థను రాజకీయ

మిగతా 2లో ▶

జగమేమాయ!



ఇలాగే ఎప్పుడూ నేనొకసారి చెప్తే వందసార్లు చూపిస్తూ ఫ్రీ పబ్లిసిటీ ఇవ్వాలని కోరుతున్నా...

కోర్టుదాటిన పరువు

ముదిరిన ఫుట్ బాల్ అసోసియేషన్ వివాదం • విజయవాడలో, విశాఖలో వేర్వేరుగా పోటీల నిర్వహణ



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ పరువు 'కోర్టు' దాటేసింది. అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి కోర్టులో వ్యాజ్యం నడుస్తుండగానే అనధికారిక ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గం రూపుదాల్చడంతో వివాదాలు నెలకొన్నాయి. చాలా రోజుల నుంచి ఈ తగాదాలు నడుస్తుండగా, తాజాగా విశాఖలో అంతర్ జిల్లా బాలుర ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహించడంతో అవి తారా స్థాయికి చేరుకున్నాయి. గత కొద్ది కాలం క్రితం గోపాలకృష్ణ అనే

మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | గురువారం 4-1-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

కోర్టుదాటిన పరువు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి అధ్యక్షుడిగా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు కార్యవర్గం ఎన్నికైందంటూ ప్రకటనలు వెలువడ్డాయి. వెనువెంటనే దీనిని సంఘ జిల్లా అధ్యక్షుడు యల్లపు రఘురాం ఖండించారు. కోర్టు వ్యాజ్యం నడుస్తున్నందున ఆ ఎన్నిక చెల్లదని, ఈ మేరకు క్రీడా శాఖ అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇలా దానికి సంబంధించిన వ్యవహారాలు నడుస్తుండగానే విజయవాడలో రాష్ట్ర అసోసియేషన్ సమావేశం నిర్వహించగా దానికి గోపాలకృష్ణ హాజరు కాలేదు. దాంతో కార్యదర్శి శ్రీనివాసరావు షోకాజ్ నోటీసు జారీ చేశారు. దానిపై ఎలాంటి స్పందన తెలియజేయకుండానే గోపాలకృష్ణ మరో కొత్త వివాదానికి తెరతీశారు. ఆలిండియా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆదేశాలను అనుసరించి ఈ నెల 2వ తేదీ నుంచి విజయవాడలో అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించాలని నిర్ణయించారు. కానీ గోపాలకృష్ణ మాత్రం ఆ ఆదేశాలతో సంబంధం లేకుండా తన ఆధ్వర్యంలో విశాఖలో ఈ నెల 3వ తేదీ నుంచి అంతర్ జిల్లా పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించేశారు. దాంతో అంత వరకు కాస్త సద్దుమణిగి ఉన్న వివాదాలు ఊపందుకున్నాయి. ఒక పక్క విజయవాడ దరి మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో ఫుట్‌బాల్ టోర్నీ జరుగుతుండగానే ఇంకో పక్క ఇక్కడ విశాఖలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బుధవారం నుంచి గోపాలకృష్ణ ఒక నకిలీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన కొంత మంది స్కూల్ విద్యార్థులను, నకిలీ అసోసియేషన్ సభ్యులను తీసుకొచ్చి పోటీలు నిర్వహిస్తున్నారు. ఇలా వేర్వేరుగా జరుగుతున్న ఈపోటీలు ఫుట్‌బాల్ అసోసియేషన్ పరువును రోడ్డున పడేశాయి. అయితే దీనంతటికీ కారణం గోపాలకృష్ణ అని సంఘ సభ్యులు విమర్శిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు కోరుతున్నారు.

కత్తి కడితే సుత్తి మోగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించకూడదనే కోర్టు ఉత్తర్వు గతేడాది కూడా ఉన్నా టీడీపీ నాయకులు వాటిని బేఖాతరు చేశారు. పైగా ఎంపీ, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు దగ్గరుండి మరీ బరిలోకి పుంజులను వదిలారు.అంతటితో ఆగకుండా అది సాంప్రదాయమని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది ఉండదని పరుషంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు తాజాగా తీర్పు వెలువరించిన హైకోర్టు పై న్యాయమూర్తినైతే ఏకంగా సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనా ఎవ్వరూ కోడి పందాలు జరిగితే దానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు డీజీపిని వ్యక్తి గత బాధ్యులను చేస్తామంటూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో పరిస్థితి మొత్తం మారిపోయే పరిస్థితి నెలకొంది. ఇంత వరకు కోర్టు నుంచి ఎలాంటి తాజా ఉత్తర్వులు లేని తరుణంలో పాత ఉత్తర్వులను పక్కనపెట్టేసిన టీడీపీ నాయకులు కోడి పందాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీనికి తోడు నిర్వహణకర్తలు పందాలు నిర్వహించుకోవచ్చని సాక్షాత్తూ హోం మంత్రి చెప్పడంతో ఇక పోలీసులకు భయపడాల్సిన పని లేదని అంతా ధీమా పడ్డారు. కానీ ఇప్పుడు మొత్తం సీన్ రివర్స్ అయిపోయింది. పందాలు జరిగితే ప్రభుత్వ సీఎస్, డీజీపీ బాధ్యులైతే బాధ్యులు కావాల్సి వస్తుందో ఇక ప్రభుత్వ పెద్దలు కూడా ఏం చేయలేని పరిస్థితి నెలకొంటోంది. దీనికితోడు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లా కలెక్టర్లను నేరుగా కోర్టుకు హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. వారు తప్పుడు నివేదికలు ఇవ్వరాదంటూ మండి పడ్డారు. న్యాయస్థానం ఎప్పుడైతే స్వీయ దృష్టి సారించి కోడి పందాలపై సునిశితంగా విచారణ చేపడుతోందో అప్పుడే ఈ ఏడాది పందాలు జరిగేవి సందేహాలు వెలువడ్డాయి. ఇప్పుడు విడుదలైన తాజా ఉత్తర్వులతో పందాల నిర్వహణపై పూర్తిగా ఆశలు వదులుకోవాల్సి పరిస్థితి నెలకొంది. హైకోర్టు ఇంత గట్టిగా చెప్పిన తర్వాతైనా టీడీపీ పెద్దలు పందాలకు అనుమతిస్తారా ఉపసంహరించుకుంటారో లేక రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా మరోసారి కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తారో చూడాలి.

వైసీపీ దొంగల పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ... జగన్ పార్టీ దొంగలముఠా అని, ఆయన పాదయాత్ర చేస్తూంటే ప్రజలు వాళ్ళ ఆస్తుల రక్షణ కోసం ఇంటి తలుపులు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంత్రి 227 కొత్త రేషన్ కార్డులు, 129 వృద్ధాప్య పింఛన్లు, 67 ఇంటి పట్టాలు, 230 ఇంటి పన్ను పుస్తకాలు లబ్దిదారులకు అందజేశారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా సిపిఎం నేతలు స్థానిక సమస్యలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని స్థానిక శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబుకు అందజేశారు.

జన్మభూమి వేదికగా జగన్‌పై విమర్శలు:- మొగ్గ ఆదినారాయణ

జన్మభూమి కార్యమ్రాన్ని జగన్‌ను విమర్శించేందుకు వేదికగా తెదేపా నేతలు వాడుకుంటున్నారని, అరిలోవ వైకాపా నేత మొగ్గ ఆదినారాయణ విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైకాపా విజయం సాధిస్తుందనే భయంతోనే తెలుగుదేశం నేతలు తమ పార్టీ గురించి అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఎందుకు వదిలేశారు

(మొదటి పేజీ తరువాయి)

లాలూచీలు ఉన్నాయని అవగతమవుతోంది. ఇంత వరకు అధికారులు, కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోలేదంటే వారికి కంపెనీ యాజమాన్యం అండదండలు కూడా ఉన్నాయనిపిస్తోంది. ఒక మూగ గిరిజన బాలికకు ఇంత అన్యాయం జరిగితే దానిని ఎలా కప్పిపూడ్చాలా అని పలువురు ప్రయత్నించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నేరం రుజువైన తర్వాత కూడా బాధ్యులపై ఇంకా చర్యలకు రంగం సిద్ధం కాకపోవడం పట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇకపోతే వీఎస్‌ఈజెడ్‌లో ఒప్పంద కార్మికుల నియామకాలు, వారికి వేతన చెల్లింపుల విషయంలో పెద్ద కుంభకోణం నడుస్తుందేమోననే భావన కలుగుతోంది. అమాయక గిరిజనులను పనుల నిమిత్తం తీసుకొచ్చి వారితో వెట్టి చాకిరీ చేయించుకుని చాలీ చాలని జీతంలో చేతులు పెడుతున్నారేమోననిపిస్తోంది. ఇవన్నీ తేలాలంటే ఈ కేసు రాజీకి బాధ్యులైన వారందరికీ అదుపులోకి తీసుకుని విచారించాల్సిన అవసరం కనిపిస్తోంది. ఇకపోతే బాధితురాలు గిరిజన తెగకు చెందినది కావడంతో కేసును ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సెల్ పోలీసు అధికారి ప్రవీణ్ కుమార్‌కు అప్పగించారు. ప్రస్తుతం ఆయన ఆధీనంలో తదుపరి విచారణ సాగుతోంది. మూగ గిరిజన యువతి జీవితాన్ని నాశనం చేసిన వ్యక్తికి కొమ్ముకాసిన వ్యక్తులందరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆటలాడుతున్న వీఎస్‌ఈజెడ్ అధికారులు..

ఒక బలహీన తెగకు చెందిన మైనర్ బాలిక ఘోరమైన రీతిలో అత్యాచారానికి గురైతే వీఎస్‌ఈజెడ్ అధికారులు మాత్రం ఇష్టానుసారం ఆటలాడుతున్నారు. అసలు జరిగిన విషయం తమకు తెలియదనే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఘటనపై ఎస్‌ఈజెడ్ అసిస్టెంట్ డెవలప్మెంట కమిషనర్ శ్రీనివాసరావును సంప్రదిస్తే ఆయన తమకు ఏమీ తెలియదంటున్నారు. పైగా ఆ విషయం వుడా చూసుకుంటుందని చెబుతున్నారు. కేసు విచారణలో ఉందని, నిజం పోలీసులే తేలుస్తారని పూర్తి బాధ్యతా రహితంగా వ్యాఖ్యానించారు. నిజానికి గార్డెనింగ్ వ్యవహారాలు ఉడావే అయినా వీఎస్‌ఈజెడ్‌కు అసలు బాధ్యత లేదనడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

తెలుగు భాష పరిరక్షణకు సీఎం ప్రకటన హర్షనీయం

(మొదటి పేజీ తరువాయి)

తాము స్వాగతిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా దీనిని పర్యవేక్షించాలన్నారు. అయితే ఇదే చొరవతో ప్రభుత్వం ఇచ్చిన ఉత్వర్వుల ప్రకారం నామ ఫలకాలు, శిలా ఫలకాలను కూడా తెలుగులోనే రాయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో తెలుగు భాష అభివృద్ధికి కొంత సమయం కేటాయించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, వార్డులో సభలు జరిగినప్పుడు అక్కడ గల పాఠశాలల్లో తెలుగు మాధ్యమం బోధిస్తున్నారో లేదో అడిగి తెలుసుకోవాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ఐదు నిమిషాలు కేటాయించి, తెలుగు భాష అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. 18 కోర్సుల్లో ఏపీలో కేవలం మూడు కోర్సులు మాత్రమే అందుబాటులో వున్నాయన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో, ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించి రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అన్ని విశ్వవిద్యాలయాల ప్రాంగణాలలో ఇంగ్లీషు శిలా ఫలకాలతో పాటు, తెలుగు శిలా, నామ ఫలకాలను ఏర్పాటుచేయాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ముందుగా ఈ పనిని చేసి, మిగతా విశ్వవిద్యాలయాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.

గంటా మారడా?

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలంటే ఆయన విద్యార్థులపై కక్ష కట్టారేమో అనిపిస్తోంది. సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమాలను బుధవారం ఇక్కడి ఏయూ కాన్వొకేషన్ హాలులో నిర్వహించారు. దీనికి మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరవ్వాల్సి ఉంది. అయితే సమయ పాలనకు పూర్తి వ్యతిరేకమైన మంత్రి గంటా దాదాపుగా మూడు గంటల సమయం ఆలస్యంగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన విచ్చేస్తున్న సందర్భంగా పచ్చ తివాచీ పరచిన ఏయూ అధ్యాపకులు పనిలో పనిగా స్వాగతం పలికేందుకు వసంతబాల, ఏయు హైస్కూల్ విద్యార్థులను పురమాయించారు. మంత్రికి స్వాగతం పలుకుదామనుకున్న విద్యార్థినులు ఎండకు మాడిపోయారు. చాలా సమయం పాటు రోడ్డుకు ఇరువైపులా నిల్చున్న విద్యార్థులు గంటల తరబడి నిల్చోలేక కొన్ని గంటల తర్వాత తివావచీ పక్కనే కూర్చుండిపోయారు. మధ్యాహ్నం 1గంటలకు అయ్యవారు కాలు మోపాక గానీ విద్యార్థినులకు కష్ట విమోచనం లభించలేదు. పసి పిల్లలు ఎండలో మాడిపోతున్నా సరే తనకేం పట్టనట్టు దాదాపు మూడు గంటలు ఆలస్యంగా కార్యక్రమానికి హాజరైన మంత్రి గంటా తీరు పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పని తనం మెరుగు పరచుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడే తిడుతున్నా ఆయనలో మార్పు రాకపోవడంపై పలువురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా తీరు మార్చుకోవాలని హితవు పలుకుతున్నారు.

ముఖ్యమంత్రికి లేఖ రాస్తా

(మొదటి పేజీ తరువాయి)

పునరావాస కేంద్రాలుగా మార్చి స్వలాభం కోసం చూస్తున్నారని, అది ఎంత మాత్రం సహించలేని విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.హిందు దేవాలయ ఆదాయాల మీద ఉన్న మక్కువ దేవుడి మీద లేకుండా పోయిందన్నారు. విజయవాడ దుర్గ గుడిలో రెండు సంవత్సరాలుగా అనేక అపచారాలు జరుగుతున్నాయన్నారు.ఇది చాలా దురదృష్టకరమని, దేశానికి కూడా అరిష్టమని చెప్పారు.భక్తులకు ప్రమాదం కలిగించే తాంత్రిక పూజలు అమ్మవారి ఆలయంలో నిర్వహించడం భరించలేనిదన్నారు. ప్రభుత్వం, దేవాదాయ శాఖ నిజ నిర్ధారణ కు ఎందుకు ఆదేశించలేదో వెంటనే చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

ఈవోపై వేటుతో సరా!

(మొదటిపేజీ తరువాయి)

డిసెంబర్ నెల 26న విజయవాడలోని కనకదుర్గ ఆలయంలో రహస్యంగా భైరవీపూజ నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు పోలీసు విచారణలో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆలయంలో నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి పూజలు జరగలేదని కేవలం శుద్ధిమాత్రమే జరిగిందని ఈవో సూర్యకుమారి చెప్పారు. ఇక్కడే ఇవో దొరికిపోయారు ఎందుకంటే, ఆలయాన్ని రాత్రి 9 గంటలకు మూసేస్తే తెల్లవారుజామున 3 గంటలకు తెరుస్తారు. అయితే, ఇవో చెబుతున్నది తప్పని సీసీ టీవీ ఫుటేజీలు చెబుతున్నాయి. రాత్రి 11.30 గంటల నుంచి తెల్లవారుజామున 1.30 గంటల వరకూ కొందరు పూజారులు ఆలయంలో ఉన్నట్లు స్పష్టంగా కనబడుతోంది. బుధవారం ఈవోపై వేటు వేశారు. వెంటనే ఈవోగా బాధ్యతలు తీసుకోవాలని రామచంద్రమోహన్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే ఈవోపై చర్యలతో విషయాన్ని విడిచిపెట్టకుండా నిజాలు నిగ్గు తేల్చాలని ప్రతిపక్షాలతో పాటుగా భక్తులు కూడా కోరుతున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

5,6తేదీలలో నూతన ఆవిష్కరణలపై సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలపై ఈ నెల 5,6తేదీల్లో జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహిస్తున్నట్టు జనజాగరణ సమితి జిల్లా అధ్యక్షుడు గేదల స్వరూప్ తెలిపారు. 50కేజీల లోపు నుంచి 75కేజీల వరకు ఏడుతరగతుల్లో మాస్టర్స్‌లో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి తరగతికి 5బహుమతులు, మొదటి ముగ్గురికి నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. పూర్తివివరాలకు 95531 15056, 99668 60419 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

డిసీఐ ప్రైవేటీకరణపై ప్రజా బ్యాలెట్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణించాలనే నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి. కుమార్, ఎం.జగ్గు నాయుడులు తెలిపారు. జగదాంబ దరి సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 5న ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అఖిల పక్ష ట్రేడ్ యూనియన్లు 200 సెంటర్లతో పాటు పరిశ్రమలు, విద్యా సంస్థలు, కార్మిక, ప్రజా కూడళ్లలో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ బ్యాలెట్ నిర్వహణ ఉంటుందని అన్నారు. 6వ తేదీన సీ హార్స్ జంక్షన్ డీసీఐ దీక్ష శిబిరం వద్ద బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే విశాఖ అఖిల పక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం అయితే ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండవని అన్నారు. బడుగు బలహీన వర్గాలు వారికి రిజర్వేషన్లు పోతాయని పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి ఎడారిగా మారుతుందన్నారు.వ్యాపార,విద్య, వైద్యసేవ,ఆ, రవాణా రంగాలు నష్టపోతామని వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐటియు గౌరవాధ్యక్షులు వి.ఎస్.పద్మనాభరాజు, నగర కార్యదర్శి బి.జగన్ లు పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే జయంతిని అధికారంగా నిర్వహించాలి

ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: అతిశూద్ర మహిళలకు చదువుకునే అవకాశం కల్పించేందుకు పూలే దంపతులు అవిశ్రాంత పోరాటం చేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని పౌరహక్కుల సంఘం ప్రతినిధి టి. శ్రీరామమూర్తి అన్నారు. భారత నాస్తిక సమాజం, సమాజ చైతన్య వేదిక సంయుక్త అధ్వర్యంలో బుధవారం జీవిఎంసీ హైస్కూలు ప్రాంగంణంలో భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే 187వ జయంతిని నిర్వహించారు. ఈ మేరకు హాజరైన వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రసంగించారు. అనంతరం శ్రీరామూర్తి మాట్లాడుతూ స్త్రీలు చదుకోవాలి వారి ద్వారా అభివృద్ధి సాధ్యమని నమ్మిన పూలే 1848లో శూద్ర బాలికలు కోసం ఒక పాఠశాలను కూడా నిర్మించారన్నారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా చేసి స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధైర్యంతో కర్తవ్య దీక్షతో ముందుకు సాగారని కొనియాడారు. సావిత్రి బాయి పూలే విద్యాబోధన కేవలం శూద్ర, అతిశూద్ర మహిళలకే కాకుండా యావత్ మహిళా సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు. అటువంటి మహోన్నత మహిళ ఉపాధ్యాయిని జయంతిని రాష్ట్రప్రభుత్వం అధికారంగా నిర్వంచాలని, అలాగే కేంద్రప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ఆమె జయంతిని నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు విజ్ఞానంద్, ద్వారిన్‌రాము, మనోరంజన్, సురేష్, హేతుప్రసాద్, మంజులత, అనంతరావు, మిరియాల గౌతమ్, జార్జిబంగారి, భారత నాస్తిక సమాజం రాంప్రభు, కార్యదర్శి ఎస్.బి. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రయూనివర్సిటీలో



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలే వేసి నివాళులర్పిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

అణగారిన కులాల వారికి విద్యనందించడంతో పాటు వారి సమస్యల పరిష్కారినికి కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని రాష్ట మానవ వనరుల శాఖా మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సావిత్రిభాయి పూలే 186వ జయంతి వేడుకలను పాఠశాల విద్యాశాఖ సర్వశిక్షా అభియాన్ అధ్వర్యంలో బుధవారం ఆంధ్రా యూనివర్సిటీలోని స్నాతకోత్సవ మందిరంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాగుతూ దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన మహిళగా కొనియాడారు. ఆమె గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వ్యక్తిగా సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి పూలే జయంతి సభలో పాల్గొన్న ప్రజాసంఘాలు

సేవలను కొనియాడారు.దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలోకెక్కారన్నారు. దేశంలోని తొలి మహిళా పాఠశాలను ప్రారంభించిన ఆమె ఉపాధ్యాయురాలిగా మహిళలకు విద్యాబోధన చేశారన్నారు. ఇక స్త్రీ విద్య కోసం పాటుపడిన సంఘసేవకురాలు సావిత్రిబాయిని పొగిడారు.రాష్ట కార్యదర్శి పాఠశాల విద్యాశాఖ గోపాలకృష్ణ ద్వవేది మాట్లాడుతూ ప్రముఖ సంఘసేవకుడు జ్యోతిరావ్‌పూలే భార్య సావిత్రిబాయని ఆ కాలంలోనే మహిళా విద్య గురించి ఎంతో తపించి పోయేవారన్నారు. దళిత వర్గంలో పుట్టిన ఈ దంపతులు బ్రిటీష్ వారి కాలంలో మహిళల హక్కుల కోసం పోరాట పటిమ ఎందరికో స్పూర్తిదాయకమన్నారు. సావిత్రిబాయి పూలే దళితుల కోసం 1852లో మొదటి పాఠశాలను కూడా ప్రారంభించడం విశేషం చెప్పుకోచ్చారు. అనంతరం రాష్ట పథక సంచాలకులు,సర్వశిక్షా అభియాన్ మరియు కమీషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ కాలంలో స్త్రీలు బయటకు వెళ్లనిచ్చేవారు కాదని సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యాబుద్ధులు నేర్పేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చారన్నారు. కానీ సావిత్రిబాయి వీటికి ఆమె భర్త జ్యోతిరావ్ పూలే తన భార్యకు పూర్తి అండగా ఉంటూ ఆమెను ప్రోత్సహించారన్నారు. దీంతో ఆమె దేశంలోనే మహిళల కోసం 1848లో తొలి పాఠశాలను ప్రారంభించి అక్కడ మొదటి ఉపాధ్యాయినిగా పాఠాలు బోధించారన్నారు. ఏ.యూ ఉపకులపతి మాట్లాడుతూ మొదట వివిధ కులాలకు చెందిన తొమ్మిది బాలికలు ఆమె పాఠశాలలో చేరి చదువుకున్నారని, ఆ తర్వాత సమాజంలో కొంత మార్పు వచ్చి తల్లిదండ్రులు తమ అమ్మాయిలను చదువుకునేందుకు పాఠశాలకు పంపించడం ప్రారంభించారన్నారు. దీంతో సావిత్రిబాయి మహిళల కోసం మరో ఐదు పాఠశాలలను ప్రారంభించడం విశేషంగా కోనియాగారు.సావిత్రిభాయి పూలే సమాజంలో ఉన్న అంటరాన్నితనానికి పోరాడి సత్యాన్ని శోధించదానికి 1873 లో తన భర్త మహత్మ పూలేతో కలసి "సత్యశోధక్"ను ప్రారంభించి బాల్య వివాహాలకు మూఢ నమ్మకాలకు సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపారు.సావిత్రిభాయి పూలే సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించింది.తన జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు,బాలికలకు అంకితమైంతన్నారు.చివరికి బ్రిటీష్ ప్రభుత్వం స్త్రీ విద్య కోసం ఆమె కృషిని గుర్తించి ఘనంగా సత్కరించిందన్నారు.అనంతరం ఉత్తరాంధ్ర జిల్లానోని మొత్తం 86 మంది ఉత్తమ మహిళా పురస్కార ప్రధానోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బలాం బలాని భాష్కర్, గ్రాడ్యుయేట్ యం.ఎల్.సి.మాధవ్,విజయ నగరం శాసన సభ్యులు గీతా, విశాఖ జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం సిగ్గుపడుతోంది

గిరిజన బాలికపై అత్యాచారాన్ని ఖండించిన ప్రజా,రాజకీయ, మహిళా సంఘాల ప్రతినిధులు



కేజీహెచ్‌లో బాధితురాలుని పరామర్శిస్తున్న వైకాపా మహిళా నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అభం, శుభం తెలియని గిరిజన బదిర బాలికపై అత్యాచార ఘటనతో సమాజం సిగ్గుపడుతోందని పలు మహిళా, రాజకీయ, ప్రజా సంఘాల ప్రతి నిధులు పేర్కొన్నారు. పొట్టగడవక కూలి పని కోసం అరకు నుంచి విశాఖ వచ్చి, దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గార్డినింగ్ పనిచేసుకుంటున్న గిరిజన బదిర యువతిపై అత్యాచారం చేసి, హింసించడాన్ని తీవ్రంగా ఖండిం చారు. నిందితులపై నిర్భయ కేసును నమోదుచేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విషయం బయటకు రాకుండా మానానికి వెలకట్టి సెటిల్‌మెంట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలి



అత్యాచారానికి గురైన గిరిజన యువతికి రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. నిందితులపై నిర్భయ కేసును నమోదు చేయాలి. అలాగే హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ విశాఖ యూనిట్ ఇన్‌ఛార్జ్ ఉమాపతిని, సెక్యూరిటీ ఇన్‌చార్జ్ సూర్యప్రకాష్ రావులపై చర్యలు తీసుకోవాలి. విషయం బయటకు రాకుండా సహకరించిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

పసుపులేటి ఉషాకిరణ్,
వైకాపా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త

నిందితులను కఠినంగా శిక్షించాలి



గిరిజన మహిళపై అత్యాచారం అత్యంత హేయకరం. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒక ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో వున్న సంస్థలో ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరం. జెర్రిపోతుల పాలెంలో మహిళపై దాడి సంఘటన జరగక ముందే, గిరిజన మహిళపై అత్యాచారం జరగడం దురదృష్టకరం. మానాన్ని డబ్బులతో కొనటం అత్యంత హేయకరం. తప్పును కప్పిపుచ్చేందుకు రూ.25 వేలు తీసుకొని పార్టీలు చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా బాధ్యులను కఠినంగా శిక్షించాలి.

గరికిన గౌరి, వైకాపా నగర మహిళా అధ్యక్షురాలు

బేరం పెట్టడం అన్యాయం



దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో గిరిజన యువతిపై అత్యాచారం ఘటన దురదృష్టకరం. సంఘటన జరిగిన వెంటనే యాజమాన్యం పోలీసులకు తెలియపర్చకుండా బేరం పెట్టడం అన్యాయం. మెడికల్ రిపోర్టుతో సంబంధం లేకుండా ముందుగానే నిర్భయం చట్టం ప్రకారం 376 సెక్షన్ క్రింద కేసును నమోదు చేసి విచారణ చేపట్టాలి. ఈ సంఘటనతో సంబంధం వున్న వారందిరిపైనా కేసులు నమోదుచేసి, కఠినంగా శిక్షించాలి.

కె.పద్మ, మహిళా చేతన కార్యదర్శి.

మైనర్ బాలికను ఉద్యోగంలో చేర్చుకోవడం చట్ట విరుద్ధం.



సి.హెచ్.నరసింగరావు, సీపీఎం నాయకులు మైనర్ బాలికను ఉద్యోగంలో చేర్చుకోవడం చట్ట విరుద్ధం. ఇందుకు బాధ్యులైన వీఎస్ఈజెడ్ డెవలపర్‌పై చర్యలు తీసుకోవాలి. గిరిజన యువతిపై అత్యాచారం జరిగిన తరువాత దానిని తెలియజేయాల్సిన సెక్యూరిటీ సిబ్బంది, దానిని దాచిపెట్టడాన్ని ఖండిస్తున్నాం. మైనర్ బాలికను కంపెనీ చేర్చుకోవడంపై మినిస్ట్రీ ఆఫ్ కామర్స్‌కు లేఖను రాస్తాం.

సీపీఎం నేత సి.హెచ్.నరసింగరావు,



మధురవాడ జోన్ 3 డిఈ ఆఫీసువద్ద కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం జోన్ -3 డీఈ రమణమూర్తికి వినతి పత్రం అందించారు - న్యూస్‌లీడర్, మధురవాడ

మహిళా సాధికారికతకు ఆధ్యురాలు సావిత్రి బాయి పూలే

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహిళా సాధికారికతకు ఆద్యురాలు సావిత్రి బాయి పూలే అని వైకాపా విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్ పేర్కొన్నారు. భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జగదాంబ దరి వైకాపా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తైనాల మాట్లాడుతూ స్త్రీ విద్యావ్యాప్తికి ఎంతగానో కృషిచేశారన్నారు. ఎన్ని అటంకాలు ఎదురైనా ధైర్యంతో కర్తవ్య దీక్షతో ముందుకు సాగారని కొనియాడారు. సమాజంలో మహిళల పట్ల వివక్షతను రూపుమాపేందుకు విశేషంగా కృసి చేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మహిళల సాధికారితను ముఖ్యమంత్రి చంద్రబాబు విస్మరించారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు అధికమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, ఉత్తర నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పీఎంపాలెం క్రైం ఎస్ఐగా సూరిబాబు



మధురవాడ, న్యూస్‌లీడర్ : ఎయిం పోర్టు ఇమ్మిగ్రేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డి. సూరిబాబు బదిలీపై ఎంపాలెం క్రైం ఎస్ఐగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంతో పాటు నగర శివారు ప్రాంతమైన మధురవాడ పరిసర ప్రాంతాల్లో నేర నియంత్రణకు తోటి సిబ్బందితో కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా పీఎంపాలెం సీఐ. లక్షణమూర్తిని కలిసి బాధ్యతలు చేపట్టారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: సుప్రీం కోర్టు తీర్పుననుసరించి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు సమానపనికి సమానవేతనం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి బుధవారం తమ డిమాండ్లను పరిష్కరించాలని కొరుతూ ధర్నా చేపట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ వయస్సు, పనిలో అనుభవం పరిగణంలోకి తీసుకుని దశలవారిగా క్రమబద్ధీకరించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.మృతుడు కుటుంబానికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బిల్ కలెక్టర్ , మీటర్ రీడర్లుకు పీస్ రేట్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. విద్యుత్ రంగంలో సర్వీసు, అవుట్ సోర్సింగ్ విధానాలు ప్రవేశపెట్టి ప్రవైటీకరణ చేసే ఆలోచనలు విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.దుర్గాప్రసాద్, ఎం. అప్పారావు, ఎన్. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారలుకు పెద్దపీట వేయాలి



నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

8 రోజుకు చేరిన రిలేనిరహార దీక్ష

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: నిత్యం ప్రాణాలతో పోరాడుతూ సముద్ర సంపదపై ఆదారపడి వున్న మత్స్యకారులను ప్రభుత్వం పెద్దపీఠ వేయాలని మాజీ మేయర్ పులుసు జనార్ధన్‌రెడ్డి కోరారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ అధ్యక్షతన మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్షలు బుధవారం ఎనిమిదొవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాకుళం లో నేటికి దీక్ష చేపట్టి 22 రోజులు పూర్తిఅవుతున్న ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణమ న్నారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు అర్హత వున్న మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బుడ్డా నీలకంఠం మాట్లాడుతూ అనేక ప్రభుత్వాలు తమని ఓటు బ్యాంకు మాత్రంగానే చూస్తు మోసం చేస్తున్నాయని అన్నారు. వేటలే సరుకు వస్తేనే ఉపాధి అని లేకుంటా పస్తులు గడిపి నిరంతరం ప్రాణాలను పణంగా పేట్టే మత్స్యకారులకు ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. . ఈ కార్యక్రమంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు గంటా పాపారావు, కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను

విజయవంతం చేయండి



పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఎం నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఈ నెల 7,8 తేదీల్లో అచ్యుతాపురంలో నిర్వహించనున్న సీపీఎం విశాఖ జిల్లా 22వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు కోరారు. జగదాంబ దరి సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహాసభలకు చెందిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మహాసభలను పురస్కరించుకొని 6 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పోరాటాలతో పాటు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అనేక రూపాల్లో సిపిఎం పార్టీ తన సేవా కార్యక్రమాలు ను జిల్లా వ్యాప్తం చేసిందన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న గిరిజన ,దళిత, వెనుకబడిన గ్రామాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. అదే సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో ఈ మహా సభలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సభల్లో భవిష్యత్ కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్య తీరు సరికాదు

విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట అధ్యక్షుడు శ్రీనివాసరావు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలును తొలగిస్తున్నామని గౌరవఅధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు అన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో తెలుగరాష్ట్రాలకు గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కృష్ణయ్యను తొలగించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని నియమించాలని తీర్మానం జరిగిందన్నారు. కాగా తమను తొలగించే అధికారం గౌరవ అధ్యక్షుడిగా ఆయనకు అర్హత లేదని వెల్లడించారు. ఏపీలో కాపులను బీసీల్లో చేర్చేవిషయంలో తామందరం మద్దతు తెలుపుతున్నామే అపహాతో తొలగించామనడం సరికాదన్నారు. అయిన ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నుకొబడిన కమిటీని రద్దు చేసే అధికారం ఆయనకు లేదని స్పష్టం చేశారు. గతంలో కాపులను బీసీల్లో చేర్చుతామని ప్రకటించినప్పుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 1250మంది ఆంధ్రుద్యోగుల సమస్యలపై ఏనాడు కూడా ప్రశ్నించలేదని దుయ్యబట్టారు. కాపులను విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పిన వ్యక్తి కృష్ణయ్య అని గుర్తుచేశారు. ఇప్పుడు తమపై నిందలు మోపి పదవీ నుండి తప్పించాలని కుట్రపన్నడం సరికాదన్నారు. త్వరలో ఆంధ్రాకు చెందిన మేధావిని గౌరవ అధ్యక్షుడిగా కమిటీ నియమించనున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోలాకి శ్రీనివాస్


సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
గురువారం 4-1-2018

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు పుష్యమాసం శుక్లపక్షం
బ.తదియ రా.21:32 వరకు
ఆశ్లేష రా.3.44 వరకు
వర్జ్యం సా.5:34 నుండి 7:02 వరకు
దు.ము: ప.10-09 నుండి 10-59 వరకు
పు.దు.మ: మ. 2-33 నుండి 3-31 వరకు
రా.కా: మ. 1-21 నుండి 2-58 వరకు

శాంతిని కోరుకుందాం

అఫ్ఘానిస్థాన్‌పై సోవియట్ దాడి తర్వాత మరింత దూకుడుగా, వివక్ష జారహితంగా ఉగ్రమూకలను సోవియట్‌కు వ్యతిరేకంగా ఉసిగొలిపింది. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిపోవటంతో, అప్పటిదాకా పెంచిపోషించిన మూకలే పక్కలో బల్లెమై పోయాయి. అది అఫ్ఘాన్ మొదలు ఇరాన్, ఇరాక్, సిరియా ఐఎస్‌ఐఎస్ దాకా జీహాద్ మూకలు కంట్లో నలుసుగా తయారయ్యాయి. ఇప్పుడు ఉగ్ర మూకల ప్రమాదం అనుభవంలోకి వచ్చిన తర్వాత ఆలస్యంగానైనా కను విప్పు కలుగటం హర్షణీయం. పాముకు పాలుపోస్తే విషం చిమ్మక మాన దని పాకిస్థాన్ విషయంలో అమెరికాకు తెలిసివచ్చింది. ఏండ్లకేండ్లుగా అమెరికా సాయం పొందుతూ అమెరికాను అంతం చేయాలనుకుంటు న్న టెర్రరిజానికి పాక్ ఆయువు పోస్తుందని అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ ఆగ్రహించాడు. ఈ క్రమంలో ట్రంప్ మాటలు గమనార్హమైనవి. గత పది హేనేండ్లలో పాక్‌కు 2.10లక్షల కోట్ల సాయం గుడ్డిగా అందించాం. దీంతో ఒరిగిందేమీ లేదు. అక్కడి నాయకులు మాకు అబద్ధాలు చెప్పారు. మాకు నమ్మకద్రోహం చేశారు. మమ్మల్ని బుద్ధిహీనులుగా భావిస్తున్నారు. ఇకనుం చి అలా జరుగనివ్వమంటూ ట్రంప్ తన ఆగ్రహాన్నీ, ఒకింత నిర్వేదాన్నీ వ్యక్తంచేశాడు. ఇదే విషయాన్ని భారత్ దశాబ్దాలుగా చెబుతున్నది. అయినా అమెరికాకు చెవికెక్కలేదు. పైగా అనేక క్లిష్ట సమయాల్లో పాక్‌కు అమెరికా వత్తాసు పలికింది. సరిహద్దు చొరబాట్లను పాక్ ప్రేరేపిస్తున్నదని భారత్ చెప్పినప్పుడల్లా కొట్టిపారేసింది. పాకిస్థాన్ స్థావరంగా చేసుకొని ఇస్లామిక్ టెర్రరిస్టు మూకలు పెచ్చరిల్లిపోతున్నాయని భారత్ అనేకమార్లు అంతర్జా తీయ సమాజానికి సాక్ష్యాధారాలతో సహా వివరించింది. అయినా అమెరికా వేటినీ పట్టించుకోలేదు. తన వ్యూహాత్మక రాజకీయ విధానాల్లోంచి దఫదఫా లుగా పాక్‌కు ఆర్థిక, సైనిక సాయం పెంచుకుంటూపోయింది. 2001 సెప్టెంబర్ 11న అమెరికాలోని ప్రపంచ వాణిజ్య కేంద్రంపై ఉగ్రదాడి తర్వాత ప్రమాదాన్ని గుర్తించిన అమెరికా చర్యలకు ఉపక్రమించింది. అయితే అప్పటికే చేయి దాటిపోయింది. ఉగ్రభూతం దేశ దేశాల్లో తిష్టవేసి శాంతి సుస్థిరతలను సవాలు చేస్తూ వస్తున్నది. రక్తపుటేరులు పారిస్తున్నది. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్‌లోని అబోతాబాద్‌లో అల్‌ఖైదా అగ్రనేత ఒసామాబిన్ లాడెన్‌ను అమెరి కా మట్టుబెట్టింది. దానికి కొనసాగింపుగానే అఫ్ఘానిస్థాన్, ఇరాక్, సిరియా తదితర దేశాల్లో తిష్టవేసిన ఉగ్రమూకలను ఏరివేసేందుకు చర్యలుచేపట్టింది. అయితే దీంట్లో కూడా ఆశించిన మేర పాక్ నుంచి సాయం అందటం లేదని, ఒంటరిగా అఫ్ఘన్‌లో పోరాడుతున్నా మని ట్రంప్ చెప్పుకునే పరిస్థితి ఎదురైంది. ఏదేమైనా ఆలస్యంగానైనా అమెరికాకు కనువిప్పు కలుగటం ఆహ్వానించదగ్గ పరిణామం. అమెరికా అనుసరించిన పాక్ అనుకూల విధానాలకు సుదీర్ఘ చరిత్ర ఉన్నది. అంతకు మించిన స్వార్థపూరిత ఆధిపత్య రాజకీయార్థిక విధానాల నేపథ్యం ఉన్నది. మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి అమెరికా, రష్యాల మధ్య కొనసా గుతున్న ప్రచ్ఛన్న యుద్ధం నేపథ్యంలో ఆసియా ఖండంలో రష్యా ప్రభా వాన్ని నిలువరించేందుకు పాకిస్థాన్‌ను విశ్వసనీయ మద్దతుదారుగా భావిం చింది. దీనికి భారత్ అనుసరించిన అలీనవిధానం, అన్ని విషయాల్లో అమె రికాకు వంతపాడకపోవటం లాంటి విధానా లు తోడయ్యాయి. అలాగే నెహ్రూ అనుసరించిన సోషలిస్టు తరహా అభివృద్ధి ప్రణాళికలు, అంతర్జా తీయంగా రష్యా అనుకూల విధానాలను సాకుగా చెప్పుకున్నది. దీంతో అమెరికా ఎన్నడూ భారత్‌ను సహజ మిత్రదేశంగా భావించలేదు. రెండో ప్రపంచయుద్ధం ముగిసిన తర్వాత మరింతగా పాకిస్థాన్‌ను నెత్తికెక్కిం చుకున్నది. 1954లోనే అమెరికా-పాకిస్థాన్ రక్షణ, సహకార ఒప్పందం కుదుర్చుకొని 50 కోట్ల డాలర్ల ఆర్థికసాయం, 70 కోట్ల డాలర్ల సైనిక సాయాన్ని అందించింది. ఇలా 1948లో ఏడు కోట్ల సాయంతో ప్రారంభిం చిన అమెరికా సాయం 2010 నాటికి 330 కోట్ల డాలర్లకు చేరింది. ఈ సహాయాన్నే ఇప్పుడు పాకిస్థాన్ ఉగ్రమూకలను పెంచిపోషించటం కోసం వాడుతున్నదంటూ దీన్నే అమెరికా నమ్మకద్రోహం అంటున్నది. ఏదైనా తనదాకా వస్తే గానీ తెలిసి రాదన్నది నిజమవుతున్నది. ప్రస్తుత అంతర్జా తీయ ఉద్రిక్త పరిస్థితికి, ఉగ్రవాదానికి మూలం దశాబ్దాలుగా అమెరికా అనుసరించిన విధానాలే కారణం. రష్యా ప్రభావాన్ని నిలువరించే పేర దేశదేశాల్లో అమెరికా మతవాదాన్ని పెంచిపోషించింది. అఫ్ఘానిస్థాన్‌పై సోవియట్ దాడి తర్వాత మరింత దూకుడుగా, వివక్షణారహితంగా ఉగ్ర మూకలను సోవియట్‌కు వ్యతిరేకంగా ఉసిగొలిపింది. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిపోవటంతో, అప్ప టిదాకా పెంచిపోషించిన మూకలే పక్కలో బల్లెమైపోయాయి. జీహాద్ మూకల మానవహననాన్ని ప్రపంచంలో ఏ మూలన జరిగినా ఖండించాలి. కట్టడి చేయాలి. పాకిస్థాన్‌కు ఈ ఏడాది ఇవ్వాలనుకున్న ఆర్థిక సాయం 14.3 వేల కోట్లు ఇవ్వబోమన్న హెచ్చరికతోనే సరిపెట్టరాదు. భారత్ సరిహద్దు వెంట జరుగుతున్న చొరబాట్లు, దాడులకు దన్నుగా నిలుస్తున్నది ఎవరో ప్రపంచానికి తెలియంది కాదు. లాడెన్ అంతంతోనే ఉగ్రకోరలు విరిగిపోవు. ఉగ్రవాదులకు నిధులు అందకుండా చేయాలి. ఉగ్రమూలా లను సమూలంగా పెకిలించి వేయా లి. ప్రపంచశాంతికి మార్గం వేయాలి.

రజనీ వెనుక బీజేపీ!



రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరిం చే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలు స్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్ని కలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయి స్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయిన ప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది.

ఎట్టకేలకు నటుడు రజనీకాంత్ తమిళ రాజకీ యాల్లో ప్రవేశిస్తున్నట్టు ప్రకటించారు. రజనీకాంత్, కమల్‌హాసన్ రాజకీయాలలోకి ప్రవేశించనున్నట్టు కొం తకాలంగా చెబుతూనే ఉన్నారు. కమల్‌హాసన్ ఒకడుగు ముందుకు వేసినట్టు కనిపించినప్పటికీ, మళ్ళా స్తబ్దుగా మారారు. దీంతో ఇక రజనీకాంత్ ముందడుగు వేస్తా రా అనే అంశంపై అందరి దృష్టి నిలిచింది. అన్నా డీఎంకు తిరుగుబాటు అభ్యర్థి, శశికళ బంధువు దినకరన్ ఇటీవల జయలలిత మరణం వల్ల ఖాళీ అయి న ఆర్‌కే నగర్ నియోజకవర్గం నుంచి గెలువడంతో భవిష్యత్ రాజకీయాలు ఎట్లా ఉంటాయనే చర్చ మొద లైంది. ఈ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత- రజనీకాంత్ తన అభిమాన సంఘాలతో ఐదు రోజుల పాటు చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన వెంటనే తాను రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్టు ఆదివారంనాడు ప్రకటించారు. రెండు ద్రవిడ పార్టీలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారనే అభిప్రాయం ఇటీవలి కాలంలో వ్యక్తమవుతున్నది. రాజకీయాలలో కొత్త నీరు చేరాలని ప్రజలు కోరుకుంటున్న దశలో రజనీకాంత్ కొత్త రాజకీ యపక్షం స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. తన రాజకీయ ప్రవేశం తక్షణావసరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అవినీతిని అంతమొందించి, నిజాయితీతో కూడిన, పారదర్శక పాలన నెలకొల్పుతానని, ఆధ్యాత్మిక రాజకీయాలు నెరపుతానని ఆయన వివరించారు. తాము ఎన్నికైతే మూడేండ్లలో వాగ్దానాలను అమలు చేస్తామని, చేయలేకపోతే వెంటనే రాజీనామా చేస్తామని చెప్పడాన్ని బట్టి ఆయన నిబద్ధత గల రాజకీయాలను ప్రచారం చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రచారం సాగించి కేజ్రీవాల్ ఢిల్లీలో విజయవంతం కావడం గమనార్హం.


రజనీకాంత్ రాజకీయాలలో నెగ్గుకురాగలరా అనే విషయం ఎట్లా ఉన్నా, ఆయన ప్రవేశించిన సందర్భం మాత్రం అనుకూలంగా ఉన్నది. జయలలిత మరణించ డం, కరుణానిధి వృద్ధాప్యంతో క్రియాశీల రాజకీయా లకు దూరం కావడం వల్ల తమిళనాట రాజకీయ శూ న్యం ఏర్పడ్డది. జయలలి త తరువాత అన్నాడీఎంకేలో చెప్పుకోదగిన నాయకుడు ఒక్కరూ లేరు. గత ఏడాది అంతా నాయకుల కుమ్ములాటతోనే గడిచింది. అన్నాడీ ఎంకేలోని రెండు పక్షాలు పదవుల కోసం తగవులాడు కోవడం, శశికళ ప్రాబల్యం నుంచి బయటపడి అధికా రం కాపాడుకోవడానికి ఒక్కటి కావడం మొదలైన పరిణామాలన్నీ ప్రజలకు రోత కలిగిస్తున్నాయి. జయల లిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగరం నియోజ కవర్గం నుంచి దినకరన్ ఎన్నికయినప్పటి కీ, ఈ ఎన్నికల ఫలితాన్ని రాష్ట్రంలో శశికళ పట్ల ఉన్న ఆదర ణకు సూచికగా భావించలేము. డీఎంకే పరిస్థితి కూడా గొప్పగా లేదు. గత అసెంబ్లీ ఎన్నిక ల ముందు కరుణా నిధి వారసత్వం కోసం ఇరువు రు కుమారుల మధ్య సాగిన కలహం పార్టీ విజయావకాశాలను దెబ్బకొట్టిం ది. స్టాలిన్ వైపు కరుణానిధి మొగ్గు చూపినప్పటికీ, ఆయకు తండ్రికి ఉన్నటువంటి జనాకర్షణ లేదు. ఏడాదికాలంగా తమిళనాడు రాజకీయం అనేక మలు పులు తిరిగింది. అసెంబ్లీలో బయటా వివిధ సందర్భా లలో ప్రతిపక్ష నేత అయిన స్టాలిన్ పరిణత వైఖరిని ప్రదర్శించలేకపో యారు. అన్నాడీఎంకే, డీఎంకే పార్టీలలో ఏదో ఒకటి అధికారంలోకి రావడం, అవినీతి పాలన సాగించడం, ప్రజలు విధిలేక రెండింటిలో ఏదో ఒక దానిని ఎన్నుకో వడం ఎంతో కాలంగా సాగు తున్నది. ఈ రెండింటికి భిన్నంగా విశ్వసనీయమైన మరో రాజకీయపక్షం లేదు. ఈ రాజకీయ శూన్యత రజనీకాంత్‌కు అనుకూలాంశం.

రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుస రించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది.

రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుస రించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది. అంటే అన్నాడీఎంకేలో నెలకొన్న అనిశ్చితి, దినకరన్ గెలుపు మూలంగా అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడైనా ముందుకు రావచ్చని భావించి ఉంటారు. ఆయన ప్రధాన లక్ష్యం అసెంబ్లీ ఎన్నికలే. రజనీకాంత్‌కు, బీజేపీతో సైద్ధాంతిక సారూప్యం ఉన్నది.

అందుకే రజనీకాంత్ పార్టీ పెడుతున్నట్టు ప్రకటించగానే, బీజేపీ నుంచి హర్షం వ్యక్తమైంది. తమిళనాడులో స్వయంగా చొచ్చుకుపోలేని బీజేపీ, తెరవెనుక ఉండి అన్నాడీఎంకే నాయకులను నియంత్రిస్తున్నదనే అభిప్రాయం ఇప్పటికే కలిగింది. రజనీకాంత్ రాజకీయ ప్రవేశానికి ప్రేరణాశక్తి కూడా బీజేపీ అనే అనుమానాలు ఉన్నాయి. తమిళ మూలాలు లేని రజనీకాంత్ ఉత్తరాది పార్టీ అయిన బీజేపీ ప్రోద్బలంతో రాజకీయాలు నెరుపుతున్నారనే ప్రచారం సాగే అవకాశం ఉన్నది. సినీ నటుడిగా తమిళ ప్రజల ఆదరణ పొందిన రజనీకాంత్, అభిమాన సంఘాలపైనే ఆధారపడకుండా, రాజకీయ పార్టీని పటిష్ఠంగా నిర్మించుకోగలగాలి. నిజాయితీతో, సమర్థవంతమైన పాలన అందిస్తాడనే నమ్మకం కలిగించడం కూడా పెద్ద సవాలు.

బుద్ధుడు సందేశాలు



చావుని చూసి హృదయం బరువైంది

సిద్ధార్థుడికి అకస్మాత్తుగా వారికి ఒక దృశ్యం ఎదురయ్యింది.నలుగురు మనుష్యులు ఒక శవాన్ని పాడెపై మోసుకుపోతున్నారు. ప్రాణంలేని శరీరాన్ని చూచి సిద్ధార్థుడు చలించిపోయాడు. "చెన్నా! ఏమిటిది వారు మోసుకుపోతున్నది, అని అడిగాడు. "పూల మాలలు, క్రొత్త బట్టలు కప్పి ఉంచారు. కాని అందరూ దు:ఖంలో ఉన్నారు ఎందుకని? అన్నాడు. సారథి యథార్థాన్ని తెలియజేసాడు. రాకుమారా! వారు మృత దేహాన్ని మోసుకుపోతున్నారు. ఆ దేహంలో ప్రాణం లేదు. ఆలోచనలు అణగిపోయాయి. అతన్ని ప్రేమించే కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు అతని దేహాన్ని శ్మశానవాటికకు తీసుకొని పోతున్నారు. అక్కడ అంత్య క్రియలు చేస్తారు..

రాకుమారుడు భయకంపితుడయ్యాడు. ఇతనొక్కడే ఇలా చనిపోయాడా? ప్రపంచంలో ఇంకెవరైనా ఇలాగయ్యారా? అని అడిగాడు. బరువైన హృదయంతో చెన్నుడు, ప్రపంచమంతా ఇంతే, పుట్టిన ప్రతి ప్రాణి చావక తప్పదు. మృత్యువును ఎవరూ తప్పించుకోలేరు అని సమాధానమిచ్చారు. సిద్ధార్థుడు ఆశ్చర్యపోయాడు. జీవితం ఇంతేనా? అంతా భ్రాంతియేనా? ఇప్పటికైనా ఈ దేహం దుమ్ములో కలిసిపోవలసిందేనా? అయినా మనుష్యులు ప్రమాదకరమైన భ్రమలో మునిగి జీవిస్తున్నారు గదా! అని వాపోయాడు. ఈ విషాద దృశ్యాల ప్రభావం రాకుమారుని మీద పడిందని సారథి గ్రహించి రథాన్ని వెనక్కి త్రిప్పాడు. రాజ వీధి గుండా పోతున్నప్పుడు కృశ గౌతమి అనే రాచ కన్య సిద్ధార్థుడిని చూచింది.

ఆలోచనలో నిమగ్నమైన అతని వదనాన్ని ఆలోచించి, ఇలాంటి సుతుణ్ణి కన్న తల్లిదండ్రులదే భాగ్యం, ఇలాంటి మగణ్ణి పొందిన స్త్రీదే సౌభాగ్యం, వారి జన్మ ధన్యం, అన్నది. ఈ మాటలు విన్న సిద్ధార్థుడు, ముక్తిని పొందినవారే ధన్యులు, వారిదే సౌఖ్యం, నిర్వాణ పథంలోని ఆనందాన్ని నేను అన్వేషిస్తాను, మనశ్శాంతిని పొందుతాను అన్నాడు.

దిన ఫలాలు
గురువారం -4-1-2018

మేషం: ఇతరుల కోసం అతిగా ఖర్చుచేస్తారు. ఉదార స్వభా వాన్ని స్నేహితులు దుర్వినియోగం చేసే ఆస్కారం ఉంది. శత్రువులు మిత్రులుగా మారి సాయం చేస్తారు.

వృషభం: కొత్త పథకాలను ప్రారంభించడానికి మంచిరోజు. వ్యక్తిగత విషయాలలో పురోగతి సాధిస్తారు. క్లిష్ట సమ యంలో జీవిత భాగస్వామి తోడ్పాటు అందిస్తారు.

మిథునం: ఉమ్మడి వ్యాపారాలు, ఊహాజనిత పెట్టుబడులకు అంత అనుకూలమైన రోజు కాదు. స్నేహితులను కలుసు కుంటారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటారు.

కర్కాటకం: సంపాదన మార్గాలు మెరుగుపడతాయి. ఆరో గ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత విషయా లలో గోప్యత పాటించాలి. ప్రయాణాల్లో ఇబ్బందులు.

సింహం: మీ అభిప్రాయాలతో కుటుంబ సభ్యులు ఏకీభవిం చలేరు. గతంలో శ్రమకు ప్రతిఫలం దక్కుతుంది. వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. ఏకాగ్రత అవసరం.

కన్య: అనారోగ్య సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి. స్నేహితు లతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లబ్ధి కలిగించే కొత్త ఎగ్జైటింగ్ పరిస్థితి ఎదురువుతంది. చికాకులు తప్పవు.

తుల: ఆర్థిక వ్యవహారాల్లో కఠినంగా ఉండాలి. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. జీవిత భాగ స్వామితో సంతోషంగా గడుపుతారు. కుటుంబం సహకరిస్తుంది.

వృశ్చికం: ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్ర యాణాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఖర్చులు పెరిగినా ప్రయోజనం ఉంటుంది. పనులపై శ్రద్ధ అవసరం.

ధనుస్సు: అనారోగ్యం నుంచి కోలుకుంటారు. స్నేహితులతో సంతోషంగా గడుపుతారు. బ్యాంకు వ్యవహారాల్లో అప్రమ త్తంగా ఉండాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

మకరం: ఆర్థిక వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉండాలి. విలు వైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. ఎదుటివారితో సంభాషించేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి.

కుంభం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో విలువైన వస్తు వులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యం విషయంలో అప్రమ త్తంగా ఉండాలి. ప్రేమవ్యవహారాల్లో భంగపాటు తప్పదు.

మీనం: భారీ ఆర్థిక వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే నష్టం తప్పదు. మిత్రులతో సంతోషంగా గడుపు తారు. గతంలో వాయిదాపడిన పనులు పూర్తిచేస్తారు.

ఆరోగ్యం

పదే పదే అనారోగ్యాల బారిన పడుతు న్నారా? జలుబు, దగ్గు, జ్వరంతో ఇబ్బందులు తప్పట్లేదా? అయితే ఈ చిట్కాలు పాటించండి. చిన్న చిన్న అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయ కూడదు. వ్యాధుల బారిన పడేకంటే వాటిని ముం దుగానే నివారించుకోవడం ఉత్తమం. ఇందుకు చేయాల్సినవి.. ముందుగా బరువును తగ్గించుకోవాలి.

ఒత్తిడిని పక్కన బెట్టాలి. సరైన సమయానికి భోజనం చేయాలి. రోజుకు 8 గంటలు నిద్రపోవాలి. ఓ పద్ధతి ప్రకారం పోషకాహారం తీసుకుంటూ వ్యాయామం చేస్తుండాలి. అతిగా తినకూడదు. సమతుల ఆహారం తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో ధాన్యపు గింజలు, కూరగాయలు, పప్పు దినుసులు, పండ్లు, పాల ఉత్పత్తులు వుండేలా చూసుకోవాలి.

బరువు తగ్గాలనుకునేవారు, డయాబెటిస్‌ను దూరం చేసుకోవాలనుకునే వారు పండ్లు, కూరగాయలను తీసుకోవడం మరిచిపోకూడదు. మానసిక ఒత్తిడిని దరిచేరనివ్వకుండా మార్పు కోసం వారానికోసారి ప్రకృతిని ఆస్వాదించే ప్రాంతాలకు వెళ్లడం చేయాలి.



అతిగా తినకండి.. అనారోగ్య సమస్యలు తప్పవ్

యాంత్రిక జీవితం తప్పనిసరి కావడంతో సరైన సమయానికి పనులను పూర్తి చేసుకోవ డానికి అలవాటు పడాలి. సమతుల ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, మానసిక ఒత్తిడికి దూరంగా వుండటం ద్వారా అనారోగ్య సమస్యలను తొలగించుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

చరిత్రలో జనవరి 4



1809: అంధులకు ప్రత్యేక లిపిని (బ్రెయిలీ లిపి) రూపొందించిన లూయీ బ్రెయిలీ జననం (మ.1852).
1915: ప్రముఖ చిత్రకారుడు పాకాల తిరుమల్ రెడ్డి జననం (మ.1996).
1945 : నటుడు, నాటక రచయిత, దర్శకుడు అయిన ఎస్.కె. మిశ్రో జననం.
1988 : భారత దేశంలో మొట్టమొదటి "టెస్ట్ ట్యూబ్ బేబీ"ని ప్రముఖ వైద్యులు ఇందిరా హిందుజా జన్మింపజేశారు.
2007: ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యుడు కోరాడ నరసింహారావు మరణం (జ.1936).
1643 : సుప్రసిద్ధ భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ జననం (మ.1727). సర్ ఐజాక్ న్యూ టన్ (జనవరి 4, 1643 - మార్చి 31, 1727) ఒక ఆంగ్లేయ భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఒక సిద్ధాం త కర్త మరియు తత్వవేత్త కూడా. ఈ ప్రపంచంలో అందరి కంటే గొప్ప శాస్త్రజ్ఞుడని కొనియాడదగిన వాడు. ప్రకృతిసిద్ధమైన తత్వశాస్త్రం మరియు అది సైన్సుగా ఎలా పరిణామం చెందింది? అన్న అంశంపై ఆయన ఎనలేని కృషి చేశారు. అందువలననే ఆధునిక ప్రపంచం న్యూటన్ను సైన్సు పితామహుడిగా గౌరవిస్తుం ది. 1687లో ప్రచురితమైన ఆయన శాస్త్ర గ్రంథం సైన్సు చరిత్రలో అత్యంత ముఖ్యమైన రచన. ఈ గ్రంథంలో గురుత్వాకర్షణ శక్తి గురించి, న్యూటన్ ప్రతిపాదిం చిన మూడు గమన నియమాల గురించి ప్రస్తావించాడు. తరు వాతి మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఈ గ్రంథమే పునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించాడు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ మరియు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపాడు.


దీంతో సూర్య కేంద్రక సిద్ధాం తంపై పూర్తిగా అనుమానం తొలగిపోవడమే కాకుండా ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. ఐజాక్ న్యూటన్ జనవరి 4, 1643లో లింకన్ షైర్ కౌంటీకి చెందిన ఒక చిన్న కుగ్రామమైన అనే గ్రామం లో జన్మించాడు. న్యూటన్ జన్మించే సమయానికి ఇంగ్లం డు ప్రపంచమంతా పాటించే క్యాలెండరును పాటిం చక పోవడం మూలాన ఆయన జన్మదినం డిసెంబరు 25, 1642గా నిక్షిప్తం చేయబడింది. న్యూటన్ తండ్రి చనిపోయిన మూడు మాసాలకు జన్మించాడు.

తిరుమల చరితామృతం

ఆభరణాలు భద్రంగా ఉన్నాయి..

మొత్తం 12 సార్లు - ఒక్కోసారి రెండు మూడు రోజులకు తక్కువ కాకుండా కమిటీ సమావేశాలు జరిపింది. సంబంధిత అన్నికార్యాలయాలలో గంటల తరబడి, రికార్డులు, ఫైళ్లు, ఆభరణాలు, ట్రెజరీలోని భద్రతా గదులు, పరకామణి విధానం, తిరువాభరణం రిజిస్టర్లు, తిరువాభరణం భద్రతా బీరువాలు (ఆలయంలో స్నపన మండపంలో బంగారు వాకిలిలోంచి వెళ్లాలి), పాత రికార్డులు పరిశీలనకు రికార్డురూం, పరకామణి, తర్వాత, బ్యాంకులు తీసుకోని వివిధ దేశాలకు చెందిన నాణాల మూటలు.. అన్నీ క్షుణ్ణంగా పరిశీలించడమైంది.

ఈ పరిశీలనలో ముఖ్యంగా తేలింది ఏమిటంటే, ఆలయంలో తిరువాభరణం (స్వామివారి నిత్య అలంకారానికి, విశేష అలంకారాలకు ఉపయోగించే నగలు) నగలు కాని, వాడకానికి ఉపయుక్తం కాక ట్రెజరీకి పంపిన నగలుకాని, హుండీలో భక్తులు వేసిన నగలు, పురావస్తు లేదా చారిత్రక విలువ లేకపోయినా, ఆలయాల్లో వాడకానికి ఉపయుక్తం కాకపోయినా, వాటిని సొమ్ము చేయడానికి తీసుకొనే చర్యలు కానీ ఎటువంటి అవకతవకలు జరగడానికి ఆస్కారం లేని చాలా కట్టుదిట్టమైన వ్యవస్థ పరిధిలో వున్నాయి. ఈ వ్యవస్థ ఇప్పటిది కాదు, దశాబ్దాలుగా అమలులోవుంది. 1907 సంవత్సరంలో మహంతుల కాలంలో ప్రత్యేక కోశాధికారిని ఏర్పాటు చేసి కోర్టువారి అధీనంలో పకడ్బందీగా ఎలా ఏయాలో నియమనిబంధనలు తయారుచేసి అమలులో పెట్టే విధానం మొదలైంది. తర్వాత తర్వాత ఆ విధానం ఇంకా పటిష్టంగా చేస్తూ వచ్చారు. ఆభరణంలోంచి చిన్నరాయి రాలినా, చిన్న ముక్క విరిగినా, ఏదయినా మరమ్మత్తు వచ్చినా, ఎప్పటికప్పుడు ప్రతి చిన్నవిషయం కూడా రికార్డులలో భద్రపరచి, విరిగిన ముక్కలకు కూడా లెక్కలు కట్టి మూటలు కట్టి, భద్రపరిచే విధానం అమలు జరుగుతోంది. ప్రతి నగకు ప్రత్యేక గుర్తింపు నంబరు ఇచ్చి, నగ వివరాలు, (ఎంత బరువు, ఎన్ని రాళ్లు, ఏ రకం రాళ్లు, నగ ఆకారం ఇత్యాదులన్నీ) తిరువాభరణం రిజిస్టర్లలో భద్రపరచడం,



నగని వాడకానికి బయటకు తీసినా, బయటకు తీసినది ఆయన సూచించిన అధికారులతో నేను చర్చలు జరిపాను. కాని ఆశ్చర్యం ఏమిటంటే, ఈ విషయంపై వాళ్ళకి కూడా ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఇటువంటి సమస్య వాళ్లకి ఇదివరకెప్పుడూ రాలేదు. చివరికి, వాళ్లు నిర్ధారించింది మన దేశ నాణాల్ని కరిగించరాదని చట్టం ఉంది. కాని అది ఇతర దేశాల నాణాలకు వర్తించదు.కనుక లోహపు ధరకు, ఎవరైనా కొనుక్కో దలిస్తే, వాళ్లకి అమ్మివేయవచ్చు అన్నారు. దేశంలో చాలా మంది, నాణాలు సేకరించేవారున్నారు. వారు నాణాలు విడివిడిగా వేరు చేస్తే కొద్దిమొత్తంలో కొన డానికి సిద్ధమే కాని, వేరు చేయని వివిధ దేశాల నాణాలు పెద్దమొత్తంలో కొనుగోలు చేయలేరు. నాణాలు వరు వేరు దేశాలవి, వేరు వేరు ఖరీదులవి, విడగొట్టాలంటే చాలాకష్టం. చాలా ఖర్చుతో కూడిన పని.. అందుకే మెటల్ ఖరీదుకు వాటిని అమ్మివేయమని సలహా ఇవ్వడం జరిగింది.

కృష్ణదేవరాయలు, ఇతర విజయనగర రాజులు, శాసనాలలో చెక్కించబడిన ఇతర దాతలు చేసిన దానాలలో విపులీకరించిన నగలు ఇప్పుడున్నాయా, లేకపోతే ఏమైనాయన్న విషయం ప్రత్యేకంగా కమిటీ చర్చించింది. దీనికి సంబంధించి, శాసనాలు, చారిత్రక ప్రచురణలు, తిరుమల ఆలయచరిత్రకు సంబంధించిన గ్రంథాలు కూడా ఈ కమిటీ పరిశీలనకు వచ్చాయి. ఆలయ రికార్డులలో 1933 సంవత్సరంలో మహంతుల నుండి పాలకమండళ్లకు ఇవ్వబడిన ఆభరణాలు, ఆస్తులు ఇత్యాది విషయాలు వివరంగా వున్నాయి. అవన్నీ ఇప్పటికీ క్షేమంగా వున్నాయి.

అంతకుముందు కాలంలో జరిగిన విషయాలు పరిశీలించడానికి రికార్డులు లేవు. తెలిసిన చరిత్రను బట్టి తెలియవచ్చేది చాలావరకు విజయనగర రాజుల కాలంలో ఆలయానికి దానాలుగా వచ్చిన నగలు (శాసనాల ద్వారా విదితమవుతున్నవి) 1933కి పూర్వమే మాయమైవుండాలి. ఈస్టిండియా కంపెనీ వారి పాలనలోనూ, అంతకుముందు, ఆర్కాటు నవాబుల కాలంలోనూ, ఈ విలువైన నగలు అప్పటి పాలకుల వశం అయి నవాబుల కాలంలోనూ, ఈ విలువైన నగలు అప్పటి పాలకుల వశం అయి వుండటానికి చాలా అవకాశాలు వున్నాయి. మహంతులకు ఆలయ పాలన అప్పగించినప్పుడు, ఆర్కాటుజిల్లా కలెక్టరు రికార్డులు తయారుచేసి వుంటారు. ఆ వివరాలు ఆర్కాటు జిల్లా రికార్డులలోగాని, మహంతుల మఠంలోకాని ఉండటానికి అవకాశం వుంది. మహంతులకు ఏమేమి సంక్రమించాయో, వాటిని బట్టి తెలియవచ్చు. ఇది ప్రత్యేకంగా పరిశోధన జరపాల్సిన అంశం.

టీచర్ సస్పెన్షన్

సీతంపేట, న్యూస్‌లీడర్: సీతంపేట మండలం పూతికవలస గిరిజన ప్రయమరి స్కూల్ లో టీచేరుగా పనిచేస్తున్న జి.శ్రీరాములు ను ఐటిడిఎ పీవో ఎల్.శివశంకర్ సస్పెండ్ చేసారు. టీచర్ మద్యం త్రాగి విధులు నిర్వహించడమే ఆకాశ్మీకంగా పీవో తనిఖీ చెయ్యడముతో తనిఖీలో స్వయంగా పరిశీలించి సస్పెండ్ చేసారు.ఈ తనిఖీలో పివోతో పాటు ఎంపిడివో రాధాకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గున్నారు.

టిక్కెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు రద్దు



ముంబై : దేశీయ క్యారియర్స్ టిక్కెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలను రద్దు చేశాయి. భీమా-కోరేగావ్ ఘటనపై నిరసనలు పుణే నుంచి మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాలకు విస్తరించడంతో, ఎయిరిండియాతో పాటు పలు దేశీయ క్యారియర్స్ ఈ నిర్ణయం తీసుకున్నాయి. జనవరి 2, 3 తేదీల్లో ముంబై నుంచి లేదా ముంబైకు వచ్చే ప్రయాణికులు విమాన టిక్కెట్లను రద్దు చేసుకున్నా లేదా రీషెడ్యూల్ చేసుకున్నా తాము ఎలాంటి ఛార్జీలను విధించమని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రైవేట్ క్యారియర్ జెట్ ఎయిర్‌వేస్ కూడా ఛార్జీల రద్దును నేటి వరకు అమలు చేయనున్నట్లు పేర్కొంది. బడ్జెట్ క్యారియర్ ఇండిగో ముంబై, పుణే ప్రాంతాల విమానాలకు టిక్కెట్ మార్పు లేదా క్యాన్సిలేషన్ ఫీజులను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. క్యాన్సిలేషన్ ఫీజుల రద్దును ఇండిగో పొడిగిస్తున్నట్లు కూడా చెప్పింది. దళితులు చేపట్టిన భీమా-కోరేగావ్ ఆందోళనలతో ముంబైలో రైళ్లన్నీ ఆగిపోయాయి. వందకు పైగా బస్సులు ధ్వంసమయ్యాయి. ఆందోళనకారులు ముంబైలోని పలు ప్రాంతాల్లో వాణిజ్య, విద్యాసంస్థలు, దుకాణాలను మూసివేయించారు. పుణే దగ్గర్లోని భీమా-కోరేగావ్ యుద్ధ స్మారకం వద్ద 200వ విజయోత్సవాల సందర్భంగా హిందూ, దళిత సంస్థల కార్యకర్తల వద్ద ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘటనలకు వ్యతిరేకంగా భరిజా బహుజన్ మహాసంఘ్ లీడరు ప్రకాశ్ అంబేద్కర్ మహారాష్ట్ర బంద్‌ను చేపడుతున్నారు.

తెలుగు వర్సిటీ దూరవిద్య షెడ్యూల్ విడుదల



హైదరాబాద్ : తెలుగు విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రంలో వివిధ కోర్సులను అభ్యసించడానికి ప్రవేశ దరఖాస్తు జనవరి 20 చివరి తేదీ అని వీసీ ఆచార్య ఎస్వీ సత్యనారాయణ తెలిపారు. ఆలస్య రుసుము రూ.300తో ఫిబ్రవరి 28లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2017-18తోపాటు గత విద్యాసంవత్సరంలో వివిధ కోర్సుల షెడ్యూల్‌ను విడుదల చేశారు. కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఆగస్టు 2 నుంచి 11వ తేదీవరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండో సంవత్స రం విద్యార్థులకు 2019 జనవరి 2 నుంచి 11 వరకు, ఎంఏలో టూరిజం, ఈఎల్‌టీ, సంగీత విశారద కోర్సులో రెండు నుంచి ఆరేండ్ల కాలవ్యవధి కోర్సులకు జనవరి 7 నుంచి 11 వరకు తరగతులు ఉంటాయన్నారు. మిగిలిన సంవత్సరాల కోర్సులకు ఏటా జనవరిలో అనుసంధాన తరగతులు నిర్వహిస్తామన్నారు. మొదటి సంవత్సరం జూన్ 30, రెండో సంవత్సరం జూన్ 31 వరకు ఎంసీజే అసైన్‌మెంట్స్, జూన్ 30 వరకు సీసీఎంటీ రెస్పాన్స్ పత్రాలు, జూలై 31కి టెలివిజన్ డాక్యుమెంటరీ సీడీ, 2019 జూలై 31న ఎంఏ జ్యోతిషం రెండో సంవత్సరం పేపర్-5 ప్రాజెక్టులను సమర్పించాలని ప్రకటించారు. 2018 అక్టోబర్, నవంబర్ మధ్య కాలంలో వార్షిక పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు.

గంగిరెద్దులను ఆడిస్తే జైలుకే..

- దూడూ బసవన్నలపై పోలీసుల ఆంక్షలు
- గొల్కొండ చౌరస్తాలో గంగిరెద్దులు ఆడిస్తూ నిరసన..



ముషీరాబాద్: కులవృత్తిని నమ్ముకుని తరతరాలుగా భిక్షాటన చేస్తూ జీవిస్తున్న గంగి రెద్దుల కులస్తులను భిక్షగాళ్లుగా పరిగణిస్తూ పోలీసులు అరెస్టు చేయడం దారుణమని పలువురు గంగిరెద్దుల వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్, చిగురు మామిడి తదితర మండలాల నుంచి 100 నుంచి 150కుటుంబాలు డిసెంబర్ మాసంలో నగరానికి చేరుకుంటారన్నారు. సంక్రాంతి వరకు నగరంలో గంగిరెద్దులను ఆడించి జీవనోపాధి పొందిన తర్వాత మళ్లీ తిరిగివెళ్తారని తెలిపారు. ఇటీవల ఇవాంకా ట్రంప్ రాక సందర్భంగా బిచ్చగాళ్లను నగరం నుంచి తరలించేందుకు 77సి కొత్తగా చట్టాన్ని తీసుకువచ్చారని, ఆ చట్టం కింద తమను కూడా చేరుస్తూ అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తున్నారని అలా దిల్‌షుక్‌నగర్‌లో సోమవారం బత్తుల రాకేష్, గంట అశోక్‌ను జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు.వారికి మద్దతుగా టీమాస్ జిల్లా నాయకులు ఎం. శ్రీనివాస్, ఎంబీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజు నరేష్ నిలిచి విడిపించారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకవక్క తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తుంటే పోలీసులు మాత్రం అనాదిగా సంక్రాంతినాడు గంగిరెద్దులను ఆడించే తమను భిక్షగాళ్లుగా చూస్తూ అరెస్టు చేయడం తగదన్నారు. ఇందుకు నిరసనగా మంగళవారం గొల్కొండ చౌరస్తాలో సుమారు 100కి మందికి పైగా గంగిరెద్దుల కులస్తులు ఎద్దులతో కలిసి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పనిచేసిన గంగిరెద్దుల కులస్తులకు డబుల్ బెడ్రూం ఇండ్లు, 3ఎకరాల భూమి, ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీసులు వేధింపులు, దాడులు మానుకొని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గంగిరెద్దుల సంఘం నాయకులు కోటయ్య, అశోక్, సమ్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు జరగడానికి వీల్లేదు

ఏసీజే జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టీకరణ



హైదరాబాద్: రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో ఎక్కడా కోడి పందేలు జరగడానికి వీల్లేదని ఉమ్మడి హైకోర్టు స్పష్టం చేసింది. ముఖ్యంగా ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తమ ఆదేశాలకు విరుద్ధంగా ఎక్కడైనా కోడి పందేలు జరిగితే అందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీలే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. ఈ మొత్తం వ్యవహారాన్ని వీరిద్దరు స్వయంగా పర్యవేక్షించాలంది. కోడి పందేల పేరుతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులంటే ప్రజా ప్రతినిధులకు ఏ మాత్రం లెక్క లేకుండా పోతోందని, జోక్‌గా భావిస్తున్నారని మండిపడింది.

ఏం చర్యలు తీసుకుంటున్నారు?

పశ్చిమ గోదావరి జిల్లాలో కోడి పందేలు జరగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను హైకోర్టు ఆదేశించింది. కోడి పందేలకు సిద్ధం చేసిన మైదానాల్లో ఎన్నింటిని తనిఖీలు చేశారు.. గత ఏడాది ఇచ్చిన ఉత్తర్వులపై ఏం చర్యలు తీసుకున్నారు.. ఎన్ని చోట్ల 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు.. తదితర వివరాలను తమ ముందుంచాలని వారికి స్పష్టం చేసింది. ఒకవేళ ఈ వివరాలను సమర్పించకుంటే స్వయంగా కోర్టు ముందు హాజరు కావాలని కలెక్టర్, ఎస్పీలను ఆదేశించింది.తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రానున్న సంక్రాంతికి కోడి పందాలు జరగకుండా చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ కలిదిండి రామచంద్రరాజు అనే వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.



ఏ రైలుకైనా 22 బోగీలే!

న్యూఢిల్లీ: రైలు బోగీల సంఖ్యలో ఏకరూపత తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అవసరమైనప్పుడు ఏ మార్గంలోనైనా ప్రయాణించడానికి వీలుగా అన్ని రైళ్లలో 22 బోగీలు అమర్చాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్లాట్‌ఫాంల పొడవు, ఇతర మౌలిక వసతుల్లో మార్పులు చేర్పులు చేస్తామని రైల్వే శాఖ మంత్రి పీయూశ్ గోయల్ చెప్పారు.ప్రస్తుతం రైలు నడిచే మార్గం, డిమాండ్ ఆధారంగా ఒక్కో బండిలో 12, 16, 18, 22, 26 చొప్పున బోగీలను అమర్చుతున్నారు. దీని వల్ల ఒక రైలు స్థానంలో మరో రైలును నడపడం సాధ్యం కావట్లేదు. ఏదైనా రైలు ఆలస్యమైనట్లయితే అందుబాటులో ఉన్న బండిని దాని స్థానంలో పంపేందుకు తాజా ప్రతిపాదన ఉపకరిస్తుందని రైల్వే అధికారులు అభిప్రాయపడుతున్నారు. తొలి దశలో ఈ మార్పులు చేయడానికి 300 రైళ్లను గుర్తించారు.

ముంబైను వణికిస్తున్న కుల ఘర్షణలు

చిచ్చుపెట్టిన 200 ఏళ్లనాటి యుద్ధం
మరణించిన దళితుల స్మారకార్థం స్తూపం నిర్మాణం



ముంబై: మహానగరం ఇప్పుడు అల్లర్లతో అట్టుడుకుతోంది. ఎప్పుడో 200 ఏళ్లనాడు జరిగిన యుద్ధం తాజా ఘర్షణలకు కారణమైంది. 200 ఏళ్ల క్రితం ఆంగ్లో-మరాఠా వార్ జరిగింది. పేష్వా బాజీరావు-2 సైన్యానికి, ఈస్టిండియా కంపెనీకి చెందిన చిన్న సైన్యానికి మధ్య యుద్ధం జరిగింది. ఈస్టిండియా కంపెనీ సైన్యంలో ఎక్కువమంది దళితులే ఉండేవారు.ఆ యుద్ధంలో మరణించిన వారిలో ఎక్కువమంది దళితులే. దీంతో వారి స్మారకార్థం సన్సవాడి గ్రామంలో బ్రిటిష్ వారు 'విజయ స్తూపం' నిర్మించారు. జనవరి 1న ఈ స్తూపం వద్ద 200వ వార్షికోత్సవం నిర్వహించారు. లక్ష మంది దళితులు స్మారక స్తూపం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో వారిపై రాళ్ల దాడి జరిగింది. ఒకరు మరణించగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా మరొకరు మరణించినట్లు తెలుస్తోంది. ఈ దాడితో ముంబై అట్టుడికింది. బుధవారం మహారాష్ట్ర బంద్‌కు దళిత సంఘాలు పిలుపునిచ్చాయి.

పేష్వా బాజీరావు-బ్రిటిషర్లకు మధ్య జరిగిన యుద్ధంలో ఆంగ్లేయులే విజయం సాధించినప్పటికీ మరణించిన వారిలో దళితులే ఎక్కువ కాబట్టి వారి స్మారకార్థం స్తూపం ఏర్పాటు చేశారు. దీనికి గుర్తుగా దళితులు ప్రతి ఏటా ఉత్సవాలు జరుపుకుంటున్నారు. అయితే ఇది బ్రిటిష్ వాళ్ల విజయం కావడంతో అతివాద సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు లక్షలాదిగా తరలివచ్చిన వారిపై దుండగులు రాళ్లు రువ్వడంతోపాటు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో ఇది కాస్తా, కుల ఘర్షణలకు దారితీసి, ముంబైకి పాకింది. మంగళవారం ఉదయమే రోడ్లపైకి చేరుకున్న ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. దీంతో లోకల్ రైళ్లు సహా పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఘర్షణలను అదుపు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ అంబేద్కర్ మనవడు, భరిపా బహుజన్ మహాసంఘ్ నేత ప్రకాశ్ అంబేద్కర్ ఆరోపించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బుధవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు.

జైల్లో శశికళను కలిసిన దినకరన్

మౌనంగానే శశికళ




బెంగళూరు: ఆర్కే నగర్ ఉప ఎన్నికలో విజయం అనంతరం టీటీవీ దినకరన్ ఈ రోజు శశికళను జైల్లో కలిశారు. సుమారు అరగంట పాటు పలు విషయాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆమె మాత్రం నోరు విప్పి ఏమీ మాట్లాడలేదని, ప్రస్తుతం ఆమె మౌన వ్రతంలో ఉన్నారని దినకరన్ వర్గీయులు తెలిపారు.జయలలిత మరణంతో ఆర్కేనగర్ ఎన్నిక అనివార్యమైంది. దీంతో శశికళ మేనల్లుడు దినకరన్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేశారు. డిసెంబరు 24న వెలువడిన ఫలితాల్లో ఎవరూ వూహించని విధంగా అధికారంలో ఉన్న అన్నాడీఎంకే అభ్యర్థి మధుసూదనన్‌పై 40వేలకు పైగా మెజార్టీతో దినకరన్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దినకరన్ ఈ రోజు జైల్లో ఉన్న శశికళను కలిశారు. ఆర్కేనగర్ ఉప ఎన్నికలో విజయం అనంతరం దినకరన్ శశికళను కలవడం ఇదే తొలిసారి. దీంతో వీరిద్దరూ ఏమి చర్చించుకు న్నారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఐతే 'దినకరన్.. శశికళతో 30నిమిషాలు మాట్లాడారని, ఆమె నోరు విప్పి ఏమీ మాట్లాడలేదు. ఎందుకంటే శశికళ మౌన వ్రతంలో ఉన్నారు. అందుకే ఆమె ఏమీ మాట్లాడలేదు. గత ఏడాది డిసెంబరు 5న తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత ప్రథమ వర్థంతి సందర్భంగా శశికళ మౌనవ్రతం చేపట్టారు. ఈ నెలలో ఎప్పుడైనా వ్రతం ముగించొచ్చు' అని దినకరన్ వర్గీయులు వివరించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శశికళ కర్ణాటకలోని పరప్పన అగ్రహారం సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తోన్న సంగతి తెలిసిందే.

గ్రామాలలో సంక్రాంతి శోభ



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతికశాఖ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అబ్బురపరచాయి. స్థానిక బాపూజీ కళా మందిర్‌లో భాషా -సాంస్కృతికశాఖ, రాష్ట్ర సృజనాత్మకత -సాంస్కృతిక సమితి సంయుక్తంగా జన్మభూమి -సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మహా గణపతి పాటకు జైవైఎస్ అంబిక చేసిన రింగ్‌డాన్స్, భారతి, యోగాంబిక, శ్రీప్రియ, శ్రావణి, భార్గవి, సాత్విక, సంజన తదితరులు చేసిన జన్మభూమి సంబరాలకు స్వాగతం అనే కూచిపూడి నృత్యం, సంక్షేమ కార్యక్రమాలపై సెమీ క్లాసికల్ డాన్స్ ఆహుతులను అలరించాయి. జాదూగర్ శ్యామ్ ఇంద్రజాల ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ సాయంత్రం వేళ సంక్రాంతి సంబరాల ద్వారా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించడం చాలా సంతోషకరమని కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ పి జగన్మోహనరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన బృందాలకు సత్కారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ బీఏ నారాయణ, జిల్లా సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయకర్త కె భాస్కరరావు, శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు ఎల్ రామలింగస్వామి, కార్యదర్శి పన్నాల నరసింహమూర్తి, డాక్టర్ నిక్కు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం



మైలవరం: మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో అంతర్‌జిల్లా బాలుర ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె తిమ్మారెడ్డి ప్రారంభించారు. తిమ్మారెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వకంగా జరగాలని, క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల వ్యక్తుల మధ్య స్నేహబంధాలు పెరుగుతాయన్నారు. 3వ ఆంధ్రప్రదేశ్ అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ బాలుర పోటీలు మైలవరంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర విభజన తరువాత 13 జిల్లాల నుంచి 250 మంది క్రీడాకారులు, 50 మంది క్రీడా విభాగం అధికారులు పాల్గొన్నారు. క్రీడాకారులు, అధికారులకు ఉచిత భోజన వసతులు కల్పించారు. జనవరి రెండో వారంలో బెంగళూరులో జరిగే సౌత్ జోన్ సంతోష్ ట్రోఫీ పోటీలలో రాష్ట్ర టీమ్ సభ్యులు పాల్గొంటారని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సుధాకరరెడ్డి, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ రియాజుద్దీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.



టెక్కలి మండలం రావివలస గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చేన్నాయుడు, మాట్లాడుతూ అందరూకి ప్రభుత్వ పథకాలు అందించటం మా జన్మభూమి కార్యక్రమం ప్రధానా కర్తవ్యం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. రాజకీయలకు అతీతంగా అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చెస్తామన్నారు.

టెక్కలి, న్యూస్‌లీడర్

టిప్పర్ బోల్తా : నలుగురి మృతి




ఆస్పరి: కర్నూలు జిల్లా ఆస్పరి సమీపంలోని రైల్వేగేట్ వద్ద బుధవారం ఉదయం టిప్పర్ బోల్తా పడిన ఘటనలో నలుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హొళగుంద మండలం కొత్తపేట గ్రామానికి చెందిన 18 మంది వలసకూలీలు పనుల నిమిత్తం నల్గొండకు వెళ్లారు. బుధవారం వారు పనులు ముగించుకొని టిప్పర్‌లో ఇంటికి బయలుదేరారు. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా ఆస్పరి సమీపంలోని రైల్వేగేట్ వద్దకు రాగానే వెనుక టైరు పేలడంతో టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో షేకమ్మ(45), నర్సమ్మ(46) అక్కడికక్కడే మృతిచెందగా, గోవిందమ్మ(55), హనుమంతమ్మ(16) ఆదోని ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 14మందిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి, పరిస్థితి విషమంగా ఉన్న మరో 9మందిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆస్పరి ఎస్సై శంకరయ్య, ఆలూరు సీఐ గౌస్ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు.

జన్మభూమి బహిష్కరణ

సీతంపేట, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి మావూరి కార్యక్రమాన్ని సీతంపేట మండలంలో పూతికవలసలో గిరిజనులు బోయికట్ చేసారు. మంగళవారం మర్రిపాడు, టిటుకుపాయి, పెద్దపొల్లా, షెడ్యూలులో భాగంగా ఒక్క పూతికావలసలోనే బోయిలను,వాల్మీకలను ఎస్టీలో చేర్చద్దంటు సిపిఎం పార్టీ గిరిజనులు జన్మభూమిని అడ్డుకున్నారు. అనంతరం మర్రిపాడు జన్మభూమిలో ఐటిడిఎ పీవో ఎల్.శివశంకర్ పాల్గుని నిర్వహించారు. ఈ కార్యక్రమములో పీఏవో భవాని ప్రసాద్, ఎంపిడివో రాధాకృష్ణ, వాటర్ షెడ్ ఎపిడి డి.లక్ష్మి , సిడిపివో నాగరాని , ఆర్ డబ్ల్యు ఎస్ మూర్తి పాల్గొన్నారు.



20, 21 తేదీల్లో 'వైజాగ్ స్టడ్ మిలియన్'



విశాఖపట్నం: విశాఖ ఆర్కే బీచ్‌లో దేశంలోనే తొలిసారి 'వైజాగ్ స్టడ్ మిలియన్' పేరుతో గుర్రపు పందాలు, గుర్రాలకు సంబంధించిన ఇతర ఆకర్షణీయ కార్యక్రమాలను ఈ నెల 20,21 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. రూ.రెండు కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమ అమలు బాధ్యతను ఈ-ఫ్యాక్టర్స్ సంస్థకు అప్పగించింది. ఆ రెండు రోజులూ గుర్రపు పందాలు, వాటితో నృత్యాలు, దేశంలోని ప్రధాన నగరాల నుంచి వచ్చిన మేలురకాల అశ్వాలతో గుర్రపు బగ్గీల ప్రదర్శనలు, పోలో క్రీడ, మ్యూజికల్ నైట్ తదితరాలు నిర్వహిస్తారు. ప్రపంచ పటంలో విశాఖకు పర్యాటకంగా ప్రత్యేక స్థానం కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తోంది. ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు పడవల పండగ(యాట్ ఫెస్టివల్) కూడా నిర్వహించనున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి పడవలను రప్పించి సాగర తీరంలో ప్రదర్శన ఏర్పాటుచేస్తారు. అనంతరం కుకింగ్ ఒలింపియాడ్ పేరుతో మరో భారీ కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నారు.

సంక్రాంతిపై గందరగోళం..

- ఇంతకీ పండగ ఎప్పుడు?..
- పంచాంగకర్తల మధ్య భేదాభిప్రాయాలు!
- ప్రజల్లో అయోమయం

(ప్రత్యేక ప్రతినిధి)



పండుగల విషయంలో ఇటీవల పంచాంగకర్తల మధ్య తరచూ భేదాభిప్రాయాలు వస్తున్నాయి. కృష్ణా పుష్కరాల నుంచి ఉగాది వరకు ఇలా ప్రతీదీ వివాదాస్పదమవుతూనే ఉంది. ఒకరు ఒక రోజున చేయాలంటే మరొకరు ఇంకో రోజున చేయాలంటూ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు సంక్రాంతి విషయంలోనూ మరోమారు పంచాంగకర్తల మధ్య భేదాభిప్రాయాలు పొడసూపాయి. పండుగ ఎప్పుడు అన్నదానిపై ఎవరికి వారే భిన్న వాదనలు వినిపిస్తున్నారు. జనవరి 14న మధ్యాహ్నం 1:46 గంటలకు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్నాడు కాబట్టి ఆ రోజే మకర సంక్రాంతి అని ధృక్ సిద్ధాంత పంచాంగకర్తలు చెబుతున్నారు. భారత సిద్ధాంత పంచాంగం కూడా ఇదే విషయాన్ని చెబుతోందని అంటున్నారు. అయితే సంక్రాంతి 14న కాదని, ఆ రోజు సాయంత్రం 7:43 గంటలకు మకర సంక్రమణం జరుగుతుంది కాబట్టి ఆ మర్నాడే మకర సంక్రమణ ప్రయుక్త పుణ్యకాలమని మరికొందరు పంచాంగకర్తలు వాదిస్తున్నారు.

క్యాలెండర్లు అన్నీ 15నే మకర సంక్రాంతి అని ప్రచురించాయి. 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ జరుపుకోవాలని గంటల పంచాంగాలు చెబుతున్నాయి. ఏపీ ప్రభుత్వం కూడా 14న భోగి, 15 సంక్రాంతి అని సెలవుల జాబితాలో పేర్కొంది.

టీయూ - 142 సందర్శన వేళలివే

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బీచ్‌రోడ్డులోని కురుసుర జలాంతర్గామి మ్యూజియం ఎదురుగా వున్న టీయూ-142 యుద్ధ విమాన మూజియం సందర్శన రోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 9గంటల వరకు సందర్శించ వచ్చని, సోమవారం సెలవు దినంగా ప్రకటించినట్టు పేర్కొన్నారు. పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.40లు, 12ఏళ్లలోపు పిల్లకు ఉచిత ప్రవేశం వుంటుందని ఉడా అధికారులు ఒక ప్రకటలో తెలిపారు.

జన్మభూమిలో వాదులాడుకున్న అధికార, ప్రతిపక్షాలు


పోలీసులతో ఘర్షణ పడుతున్న వైసీపీ నేతలు

గాజువాక, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలు అదే ఆపార్టీకి చివరి జన్మ భూమి కార్యక్రమాలని పెద్ద ఎత్తున వైసిపి నేతలు ఆందో ళనలు నిర్వహించారు. బుధవారం 63,64 వార్డులకు గాను గాజువాక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో జన్మ భూమి- మాఊరు కార్యక్రమాన్ని అధికా రులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమం వద్దకు మాజీ కౌన్సిలర్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్త లు, నాయకులు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమం లో ప్రజా సమస్యలు ఎన్నింటిని పరిష్కరిం చారో శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు తెలపాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును డిమెండ్ చేసారు. ఎమ్మె ల్యే పల్లా ఎంత వారించిన వైసిపి నేతలు వినకపోవడంతో ఇంతలో తెదెపానేతలు కలుగజేసుకొని వారితో వాగ్వాదా నికి దిగారు. ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకొంటూ ఒకరిపై ఒకరు తోసుకొనే ప్రయత్నాలు చేయడంతో సమస్య తీవ్రతను గ్రహించిన పోలీసులు ఆందోళన కారణంగా వారు రంగప్రవేశం చేసి వైసిపి నేతలను అక్కడి నుండి తరలించారు. జన్మభూమి కార్యక్రమాలు ప్రజలను పీక్కుతినేందుకేనని వైసిపి నేతలు ఎద్దెవా చేసారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలో వందల కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగిం దని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ప్రభుత్వ ఇళ్ళ మంజూరు తదితర ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సోమన్నారాయణ, గాజువాక తహశీ ల్దార్ వేణుగోపాల్, జన్మభూమి ప్రత్యేక అదికారి డి సకలా ండ్డి, మాజీ కార్పోరేటర్ పల్లా శ్రీనివాస్ (చిరంజీవి), పాల్గొన్నారు.

ఓపెన్ ఆడిటోరియం పనులపై కళాకారుల అసంతృప్తి



గాజువాక,న్యూస్‌లీడర్ పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 52వ వార్డు పరిధి సమతానగర్‌లో గల 1.30 ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఓపెన్ ఆడిటోరియం పనులు ప్రారంభమైయ్యాయి. ప్రధానంగా నగరపాలక సంస్థ అందిస్తున్న 225 లక్షల రూపాయల నిదులతో ప్రారంభమైన ఓపెన్ ఆడిటోరియం పనులను జీవీఎంసీ అధికారులు, ఉడా అదికారులు పరిశీలిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్ నెల 7వ తేదీన రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఓపెన్ ఆడిటోరియం పనులు ప్రారంభం కావడంతో గాజువాక రంగస్థల కళాకారుల సమాఖ్య అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రదానంగా గాజువాకలో ఏసి ఇండోర్ ఆడిటోరియం నిర్మించాలని గత 6 సంవత్సరాల నుండి కళాకారుల సమైఖ్య తరపున తమ పోరాటాలు, వినతులు సాగుతున్నాయని, నేతలు కొత్తగా ఓపెన్ అడిటోరియం నిర్మాణం చేయడం దారుణమని వారు వాపోతున్నారు.

గ్యార్వి ఉర్స్ ఉత్సవాలకు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు ఆహ్వానం


ఎమ్మెల్యేకు అహ్వాన పత్రిక అందిస్తున్న ముస్లిం సోదరులు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: గ్రేటర్ విశాఖ 40 వ వార్డు పరిది డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ -ఈ -అల్ ఖదీర్ ఆధ్వర్యంలో ఈనెల 5 ,6 వ తేదిల్లో నిర్వహించనున్న గ్యార్వి షరిఫ్ ఉర్స్ ఉత్సవాలకు సంబందించి మస్జిద్ కమిటి సభ్యులు ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష?కుమార్ రాజుకు అహ్వానించారు . ఈమేరకు బుదవారం ఉదయం ఎమ్మెల్యే నివాసానికి వెళ్ళిన ముస్లిం సోదరులు ఎమ్మెల్యే విష్ణుకు మార్ రాజు ను కలసి ఉర్స్ అహ్వానా పత్రికను అంద జేశారు . కార్యక్రమంలో బిజేపి 40 వ వార్డు అద్యక్షులు కాళ్ళ ఆదిబాబు , గ్యార్వి షరిఫ్ ఉర్స్ కమిటి అద్యక్షులు షేక్ .నూరి , మస్జిద్ కమిటి అద్యక్షులు ఉస్మాన్ అలీ , ఉపాధ్యక్షులు ఎం .డి సర్వర్ , కార్యదర్శి అన్సర్ వలీ , మున్నా, బాషా, పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గున్నారు .

మన అంకిత భావంతోనే

ప్రజల్లో సానుకూలత సాధ్యం

'జన్మభూమి-మావూరు' 2వరోజు నిర్వహణపై టెలికాన్ఫరెన్స్‌లో సీఎం

అమరావతి, న్యూస్‌లీడర్ ఐదో విడత జన్మభూమి-మావూరు తొలిరోజు విజయవంతం అయ్యింది. ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం శుభదాయక మన్నారు గ్రామ, వార్డు సభల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని మన అంకిత భావంతోనే ప్రజల్లో సానుకూలత సాధ్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బుధవారం తన నివాసం నుంచి రెండవరోజు జన్మభూమిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సంక్షేమం, ప్రణాళికా శాఖ,రియల్ టైం గవర్నెన్స్ , గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనా సంస్థల అధికారులు ఎస్.ఎస్.రావత్, సంజయ్ గుప్తా, అహ్మద్‌బాబు, రామాంజనేయులు, కృష్ణ మోహన్ తదితరులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో గ్రామ సభలు



మల్కాపురం,న్యూస్‌లీడర్ మల్కాపురం జీవీఎంసి 49వ వార్డులో మల్కాపురం మార్కెట్ వీధి లో మంగళ వారం సాయంత్రం జరిగిన గ్రామ సభ లో 49 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్ మాట్లడుతూ జన్మ భూమి మా ఊరు ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ. కార్యక్రమం లో జోగి పోలిరెడ్డి .యూసీ.డి.సి ఓ. కొండమ్మ పోలిరెడ్డి సివిల్ ఏఈ రత్నాకర్ టీడీపీ నాయకులు నరసింగరావు శ్రీలక్ష్మి శివ పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సీడీపీ పద్మావతి అన్నారు. 68వ వార్డు ఇందిరా నగర్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని ముందుగా టీవీ ద్వారా ప్రజలకు వినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అన్ని విభాగాల అధికారులు కృషిచేయాలన్నారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శాంతిభద్రతల పట్ల అవగాహన కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మూర్తియాదవ్, బాలసుబ్రమణ్యం, సత్తిరాజు, కుమార్, జయ శంకర్, డి.రాము బొడ్డేటి ఉమా, తులసీ, కొల్లి అప్పారావు, పాల్గొన్నారు.

ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సాహించాలి


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న బలిరెడ్డి నాగేశ్వరరావు

అగనంపూడి, న్యూస్‌లీడర్ : ఎవ్వర్‌గ్రీన్ యూత్ ఆధ్వర్యంలో ఎర్రదిబ్బల వద్ద 2018 న్యూ ఇయర్ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈపోటీలను సీడ్యాసీ అధ్యక్షుడు దువ్వాడ రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 56వ వార్డు సీనియర్ టీడీపీ నేత బలిరెడ్డి నాగేశ్వరరావు బ్యాట్‌తో ప్రారంభించారు. అనంతరం దువ్వాడ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ క్రికెట్ యువతకు స్ఫూర్తిదాయకం అని ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అగనంపూడి ప్రాంతంలో క్రీడా మైదానం ఏర్పాటుకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ద్వారా కృషి చేస్తానని బలిరెడ్డి నాగేశ్వరరావు అన్నారు. ఎవ్వర్‌గ్రీన్ యూత్ నాయకులు భాస్కర్, సాగర్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 24టీంలు పాల్గొంటాయని తెలిపారు బలిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారి బుద్ధమహాలక్ష్మి నాయుడు, యూత్ ప్రతినిధులు జయప్రకాష్‌రెడ్డి, జాన్‌డేవిడ్, రవి, స్థానిక టీడీపీ నాయకులు కడవల రమణ, డి.చిన్న వెంకటరామణ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంసీ రద్దు చేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ దేశ వ్యాప్తంగా దాక్టర్లు చేస్తున్న సమ్మెకు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటెటీవ్‌ల యూనియన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఏపీ ఎంఎస్ఆర్‌యూ జిల్లా కార్యదర్శి కె. సంతోష్‌కుమార్ తెలిపారు. ఎన్ఎంసీ రద్దు చేయాలని కోరుతూ కేజీహెచ్ ఆవరణలో చేపట్టిన సమ్మెలో పాల్గొన్న ఆయన మాటాడుతూ దాక్టర్లు చేస్తున్న సమ్మె వారి భవిషత్‌కే కాకుండా ప్రజల ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావం పడుతుందని వైద్య విద్య ప్రాధాన్యత పలు నకిలీ వైద్యులు పెరుగుతారన్నారు. వైద్యం వ్యాపారంగా మారి విదేశి పెట్టుబదుదారుల చేతుల్లోకి పోతుందని అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ వైద్యాన్ని, వైద్య విద్యను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజలందరిపైనా వుందని ప్రభు త్వం కొత్తగా ప్రవేసపెట్టిన ఎన్ఎంసీ రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

పంచవైష్ణవి క్షేత్రదర్శిని బస్సులకు ప్రజాదరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మార్గశిర మాసంలో ఒకే రోజు ఐదు వైష్ణవక్షేత్రాలను దర్శించుకునే విధంగా రూపొందించిన పంచవైష్ణవి క్షేత్రదర్శిని బస్సులకు ప్రజల ఆధరణ బాగుందని ఈ బస్సులను ధనుర్మాసం వరకు కొనసాగించనున్నట్టు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులు 6,7 తేదీల్లో ద్వారకాబస్‌స్టేషన్ నుంచి బయలుదేరి ద్వారకాతిరుమల, అంతర్వేధి, అప్పన్నపల్లి, ర్యాలీ, అన్నవరం క్షేత్రలు దర్శించుకుని తిరిగి రాత్రి విశాఖ చేరుకుంటాయని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 99592 25 602 నెంబర్‌కు సంప్రదించా వచ్చని ఆయన తెలిపారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బురుజుపేటలో వేంచేసిన శ్రీకనక మహాలక్ష్మి దేవస్థానంలో 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వంచారు. ఈ పూజ ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. అమ్మవారికి నిర్వహించే ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచిన భక్తులు రూ.1.116లు చెల్లించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని అలయ కార్యనిర్వాహణాధికారి జ్యోతిమాధవి తెలిపారు.

శ్రీచక్రనవ వర్ణార్చన, లక్ష్మీహెరామం

పౌర్ణమి సందర్భంగా అమ్మవారి దేవస్థానంలో ఉదయం శ్రీచక్రనవ వర్ణార్చన లక్ష్మీహెరామం నిర్వహించారు.

శ్రీ మహా కామేశ్వరి పీఠంలో పౌర్ణమి పూజలు

10న కాలసర్పదోష నివారణ- నాగశాంతి మహాయజ్ఞం



పెందుర్తి, న్యూస్‌లీడర్ : పెందుర్తి సాధుమఠం దరి, కామేశ్వరి పీఠంలో పుష్యమాస పౌర్ణమి సందర్భంగా భక్తుల చేత గోపూజను మహర్షి యద్దనపూడి అయ్యన్నవంతులు చేయించారు. మంగళవారం జరిగిన ఈ పూజల్లో అమ్మవారికి, నాగదేవతకు రుద్రాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి అమ్మవార్లకు పట్టు పీతాంబరాలు సమర్పించారు. పౌర్ణమి సందర్భంగా నవావరణార్చన చేశారు. అంతేకాకుండా భక్తులచేత కాలసర్పదోష నివారణ మహాయజ్ఞం నిర్వహించారు. 2018 సం॥రంలో జ్యోతిర్మండలంలో ప్రతినెలా 14 రోజులు 7 గ్రహాలు రాహు-కేతువుల మధ్య బంధించబడతాయి. ఆ 14 రోజుల సమయాన్ని కాలసర్ప యోగం అంటారని అయ్యన్నవంతులు వివరించారు. ఆ సమయంలో పుట్టిన పిల్లలకు జాతకంలో కాలసర్పదోషం ఉంటుందని తెలిపారు. ఈ దోషం ఒక భయానకమైన యోగంగా అభివర్ణించారు. జనవరి నెల 10వ తేదీ స్వాతి నక్షత్రం ఉందని, పీఠంలో కాలసర్పదోష నివారణ నాగశాంతి మహాయజ్ఞం నిర్వహిస్తామని మహర్షి యద్దనపూడి అయ్యన్నవంతులు తెలిపారు.

టీ 20 విజేత ఈకోర్సా



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బిజూ పట్నాయక్ టీ 20 క్రికెట్ టోర్నీలో ఈకోర్సా జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్లో జైపూర్ ఏ జట్టు తొమ్మిది వికెట్లకు 110పరుగులకు చేయగా ఈ కోర్సా జట్టు ఏడు వికెట్ల నష్టానికి విజయాన్ని దక్కించుకుంది ఈకోర్సా జట్టు బౌలర్ మధుసూధన్‌రావు ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

ఎమ్మెల్యే గణబాబు


మాట్లాడుతున్న గణబాబు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వాన్ని నేరుగా వారి చెంతకే తీసు కొస్తున్నామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు అన్నా రు. ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ బాజీ జంక్షన్ కూడలి రైతుబజార్ మైదాన ప్రాంగణంలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత బుధవారం ఉదయం లక్ష్మి నగర్ , సుసర్ల కాలనీ ' బాజీ జంక్షన్ సంత ప్రాంతాలను పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రములో వుడా విసి బసంత్ కుమార్ , ఏ ఈ అర్చన వార్డ్ టీడీపీ అధ్యక్షుడు నమ్మి శ్రీను , నగర కార్యదర్శి బొమ్మిడి రమణ , పిల్లల మాణిక్యం , తదితరులు పాల్గొన్నారు అలాగే స్థానిక 36,43 వార్డులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం పాల్గొన్న ఆయన రామమూర్తి పంతులు పేట పార్టీ పతాకాన్ని ఎగురవేసిలో ప్రాంరభించారు.తదనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు .అర్హులైన వారికి పట్టాల పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సరగడం రాజశేఖర్ , రంజిత్ కుమార్ బి .రాజు రెడ్డి , యలమంచిలి కనకేశ్వరావు , కే .వెంకటేశ్వరావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గున్నారు .

కేఏటీ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ప్రతిభ




విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్టు (కేఏటీ) ఒలపియాడ్ పరీక్షలో రామ్‌నగర్ బ్రాంచికి చెందిన 55మంది సీ-బ్యాచ్ చైతన్య విద్యా ర్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు శ్రీచైతన్య టెక్నోస్కూల్ ఉత్తరాంధ్ర ఏజీ ఎం ఎంవీ.సురేష్ తెలిపారు. తొలిసారిగా నిర్వహించిన నాలెడ్జ్ ఎసెస్‌మెంట్ టెస్టు గణితంలో 18మంది, ఫిజిక్స్‌లో 24మంది, కెమిస్ట్రీలో 13మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శ్రీచైతన విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్.రావు, ప్రిన్సిపాల్ భాను గణేష్ కుమార్ సంస్థ ఉపాధ్యాయులు అభినందించారు.

అందుబాటులోకి వెట్ క్లాత్ హేంగర్స్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అపార్ట్ మెంట్‌లలో సులభంగా బట్టలు ఆర వేసుకునేందుకు హార రుద్ర సిస్టమ్స్ వెట్ క్లాత్ హేంగర్ సాధనాన్ని అం దుబాటులోకి తీసుకువచ్చింది. జీవ న విధానంలో వచ్చిన మార్పులు కారణంగా విశాలమైన ఇండిపెం డెంట్ గృహాల్లో కనుమరుగై బహు ళ అంతస్థులు ఎక్కువయ్యా యి. దీంతో అపార్ట్‌మెంట్‌లలో ఉతికిన బట్టలు ఆరవేసుకోవడానికి తగిన స్థలం లేకపోవటంతో చిన్న, చిన్న సమస్యలు నెలకొంటున్నాయి. ఈ సమస్యను తీర్చేందుకు హార రుద్ర సిస్టమ్స్ అందుబాటులోకి తీసుకువ చ్చిన వెట్ క్లాత్ హేంగ ర్స్‌తో సులభంగా, సురక్షితం గా తక్కువ స్థలంలో ఎక్కువ బట్టలు ఆరబెట్టు కోవచ్చు. ఇంతవరకు హై దరాబా ద్‌లో సేవలు అందిస్తున్న ఈ సంస్థ, విశాఖలో కూడా ఈ విధా నాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. www.harss.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

ముగిసిన సరస్ డ్వాక్రా బజార్


డ్వాక్రా బజార్ ఉత్పత్తులను తిలకిస్తున్న సందర్శకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూ ఇంజినీరింగ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్ సరస్ 2017 ఘనంగా ముగిసింది. గత నెల డిసెంబర్ 22వ తేదీ నుంచి నిర్వహించిన ఈ ఉత్సవాల్లో దేశనలుమూలల నుంచి విచ్చేసిన స్వయం సహాయక బృందాల సభ్యులు 300ల స్టాల్స్‌తో తమ ఉత్పత్తులను విక్రయించారు. ప్రారంభం నుంచి ఈ ఎగ్జిబిషన్ నగరవాసుల నుంచి మంచి ఆధరణ లభించింది. సరస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదికపైన ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో అకట్టుకున్నాయి

లీడర్ ఎంప్లాయిమెంట్ న్యూస్

ఐసీఎస్ఐఎల్‌లో ఇంజినీర్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఇంటెలిజెంట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇండియా లిమిటెడ్ (ఐసీఎస్ఐఎల్) ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు...

ఇంజినీర్: 05 పోస్టులు

అర్హత: ఇంజినీరింగ్ డిప్లొమా (ఈసీఈ/ సీఎస్ఈ/ ఐటీ).

అనుభవం: కనీసం 5 సంవత్సరాలు. ఇన్‌స్టలేషన్, టెస్టింగ్, సీసీటీవీ, నెట్‌వర్క్ సెక్యూరిటీ సర్వీయలెన్స్ విభాగాల్లో అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 45 సంవత్సరాలు.

జీతం: రూ.22,000.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 19.01.2018.

సీఐఎస్ఎఫ్‌లో 118 స్పోర్ట్స్‌కోటా పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్) స్పోర్ట్స్‌కోటా ద్వారా అసి స్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు....

స్పోర్ట్స్‌కోటా పోస్టులు: 118 (మెన్-87, ఉమెన్-31)

1) అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్): 31 పోస్టులు

అర్హత: డిగ్రీ.

వయోపరిమితి: 20 - 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

2) హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ): 87 పోస్టులు

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత.

వయోపరిమితి: 18 - 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

విభాగాలు: అథ్లెటిక్స్-20, బాక్సింగ్-09, బాస్కెట్‌బాల్-10, ఫుట్‌బాల్-10, జిమ్నాస్టిక్స్-03, హాకీ-06, జూడో-10, షూటింగ్-16, స్విమ్మింగ్-08, వాలీబాల్-10, రెజ్లింగ్-06, వెయిట్ లిఫ్టింగ్-10.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.

ఎంపిక విధానం: ట్రయల్ టెస్ట్, ప్రొఫీషియన్సీ టెస్ట్, ఫైనల్ సెలక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్.

దరఖాస్తు ఫీజు:రూ. 100. ఎస్సీ,ఎస్టీ,ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు ఎలాంటి ఫీజు లేదు.

చివరితేది: 02.02.2018.

జేఎన్‌యూలో 90 టీచింగ్ పోస్టులు

న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు...

పోస్టుల సంఖ్య: 90

1) ప్రొఫెసర్: 24

2) అసోసియేట్ ప్రొఫెసర్: 27

3) అసిస్టెంట్ ప్రొఫెసర్: 39

అర్హత: యూజీసీ నిబంధనల ప్రకారం.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 29.01.2018.

టీఎస్ ట్రాన్స్‌కోలో 1100 జూనియర్ లైన్‌మెన్లు

తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (టీఎస్ ట్రాన్స్‌కో) 1100 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది. వీటిలో సదరన్ జోన్‌లో 657, నార్తర్న్‌జోన్‌లో 443ఖాళీలు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

అర్హత: పదోతరగతి అనంతరం ఎలక్ట్రికల్ లేదా వైర్‌మెన్ ట్రేడ్‌లో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి. లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్ ఒకేషనల్ కోర్సు పాసై ఉండాలి.

వయోపరిమితి: జులై 1, 2017 నాటికి కనిష'ంగా 18 గరిష'ంగా 35 ఏళ్లలోపు వయసు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయిదేళ్లుబీ దివ్యాంగులకు పదేళ్లు గరిష' వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.

ఎంపిక విధానం: రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపికచేస్తారు. 80 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 80 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. వీటిలో 65 ప్రశ్నలు ఐటీఐ/ ఒకేషనల్ కోర్సులోని ఎలక్ట్రికల్ సబ్జెక్టుపై ఉంటాయి. మిగిలిన 15 ప్రశ్నలు జనరల్ అవేర్‌నెస్, న్యూమరికల్ ఎబిలిటీ నుంచి అడుగుతారు. పరీక్ష వ్యవధి 2 గంటలు.

ముఖ్యమైన తేదీలు:

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: జనవరి 5 నుంచి

దరఖాస్తు ఫీజు: రూ. వంద

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జనవరి 20

హాల్ టికెట్లు: ఫిబ్రవరి 5 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పరీక్ష తేదీ: ఫిబ్రవరి11,2018 మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు.

ఏనిమల్ హస్బెండరీ అండ్ వెటర్నరీ సర్వీసెస్ విభాగంలో 126 వెటర్నరీ ఆఫీసర్స్

బెంగళూరులోని ఏనిమల్ హస్బెండరీ అండ్ వెటర్నరీ సర్వీసెస్ విభాగం హైదరాబాద్-కర్ణాటక రీజియన్ల నుంచి వెటర్నరీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు...

లి వెటర్నరీ ఆఫీసర్స్: 126 పోస్టులు

అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ (వెటర్నరీ సైన్స్) - బీవీఎస్సీ/ బీవీఎస్సీ అండ్ ఏహెచ్. కర్ణాటక వెటర్నరీ కౌన్సిల్ సభ్యత్వం ఉండాలి. హైదరాబాద్, కరా?టక రీజియన్లకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

వయసు: 18 - 35 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.

చివరితేది: 25.01.2018.

చిరునామా: Commissioner,
Commissionerate,
Dept. of Animal Husb. & Vet Services,
II Floor, Vishveshwaraiah Mini Tower,
Dr B.R. Ambedkar Veedhi,
Bengaluru - 560 001.

హెచ్-1బీపై మరో బాంబ్!

గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసినా వీసా గడువు పొడిగించరు   దాదాపు 7.5 లక్షల మంది భారతీయులపై ప్రభావం



వాషింగ్టన్: అమెరికాలో విదేశీయులు ఉద్యోగాలు చేయడానికి ఉపకరించే హెచ్1బీ వీసా విధానంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తీసుకొస్తున్న ఓ ప్రతిపాదన మరింత ఆందోళన కలిగిస్తోంది. 'అమెరికా వస్తువులనే కొనండి. అమెరికా జాతీయులనే ఉద్యోగాల్లో నియమించుకోండి' అన్న ట్రంప్ నినాదానికి అనుగుణంగా ఆ దేశ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం హెచ్%--%1బీ వీసాల విధానంలో ఈ కొత్త సవరణను ప్రతిపాదిస్తోంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం హెచ్1బీ వీసా ఉన్న వారు గ్రీన్ కార్డుకు దంఖాస్తు చేసుకున్న సంద ర్భాల్లో...ఒకవేళ గ్రీన్ కార్డు అప్లికేషన్ పరిశీలనలో ఉండగానే హెచ్1బీ వీసా గడువు ముగిసిపోతే అప్పుడు గ్రీన్‌కార్డుపై నిర్ణయం వెలువడే వరకు వీసా గడువును పొడిగిస్తారు.ఇకపై ఈ విధానాన్ని కొనసాగించకూడదనీ, హెచ్%--%1బీ వీసా కలిగిన వారు గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ...గ్రీన్‌కార్డు మంజూరవడానికి ముందే వీసా గడువు పూర్తయితే అలాంటి వారిని స్వదేశాలకు పంపించేయాలని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. భారత ఐటీ కంపెనీలు ఏటా అధిక సంఖ్యలో హెచ్%--%1బీ వీసాలను సంపాదించి అమెరికాలో తమ కార్యకలాపాల కోసం ఇక్కడి నుంచే ఉద్యోగులను తరలిస్తుండటం తెలిసిందే. తాజా నిర్ణయం అమల్లోకి వస్తే అమెరికాలో పని చేస్తున్న 5 లక్షల నుంచి ఏడున్నర లక్షల మంది భారతీయులపై ప్రభావం పడే అవకాశం ఉంది. వారంతా గ్రీన్‌కార్డుకు దర ఖాస్తు చేసుకున్నా, వీసా గడువు ముగిసేలోపు అది మంజూరవ్వకపోతే మన దేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. ఇప్పటికే హెచ్1బీ వీసాల జారీ, కొనసాగింపు నిబంధనలను ట్రంప్ యంత్రాంగం ఒక్కొక్కటిగా కఠినం చేస్తుండటం తెలిసిందే.

ఎందుకీ ప్రతిపాదన?


ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే గ్రీన్ కార్డుకు దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే వీసా గడువు ముగిసిన విదేశీ ఉద్యోగులు అమెరికా విడిచి స్వదేశాలకు వెళ్లిపోవాల్సి ఉంటుంది. అలాంటి వారి సంఖ్య లక్షల్లోనే ఉంటుంది. వారందరి ఉద్యోగాలూ ఖాళీ అవుతాయి కాబట్టి ఆ కొలువులు అమెరికా జాతీయులకే దక్కుతాయనేది ట్రంప్ ఆలోచనగా తెలుస్తోంది. విదేశీయులు 'కొల్లగొడుతున్న' ఉద్యోగాలను మళ్లీ అమెరికన్లకే ఇప్పిస్తానంటూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన ట్రంప్...ఆ మాటను నిలబెట్టుకునేందుకే మొదటి నుంచి హెచ్%--%1బీ వీసాలపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారని పలువురు విశ్లేషిస్తున్నారు.

పెరూలో బస్సు ప్రమాదం.. 48మంది మృతి



లిమా: పెరూలో ఘోర బస్సు ప్రమాదం సంభవించి 48 మంది మృత్యువాతపడ్డారు. పెరూ రాజధాని లిమాకు 57 మందితో ప్రయాణిస్తున్న బస్సు.. ట్రక్కుకు ఢీకొట్టి లోయలో పడిపోయింది. బస్సు ఎత్తైన కొండ ప్రాంతం నుంచి కిందకు పడిపోవడంతో 48 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.ప్రమాదం జరిగిన పసమాయో ప్రాంతం చాలా ప్రమాదకరమైన కొండ అంచు ఇరుకైన రోడ్డు కావడంతో ఈ హైవేను డెవిల్ కర్వ్ అని అంటారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను బయటకు తీసేందుకు సహాయక సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అధికారులు వెల్లడించారు. ప్రమాదంపై పెరూ అధ్యక్షుడు పెడ్రో పాబ్లో విచారం వ్యక్తంచేశారు. పెరూలో రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయి. 2016లో రోడ్డు ప్రమాదాల కారణంగా 2600 మంది మరణించారు

చాక్లెట్ జీవితం మరో 40 ఏళ్లు?



లండన్: ప్రపంచవ్యాప్తంగా పలువురికి అత్యంత ప్రీతిపాత్రమైన చాక్లెట్లు మరో 40 ఏళ్ల తర్వాత కనిపించవా? వాటి తయారీకి అవసరమైన ముడిపదార్థం కొంత తీవ్రం కానుందా? అవును.. ఆ ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తోంది తాజా అధ్యయనం. సాధారణంగా చాక్లెట్ల తయారీకి అవసరమైన ముడిపదార్థం కకావో మొక్కల నుంచి లభిస్తుంది. ఉష్ణోగ్రత, వర్షపాతం, ఆర్ద్రత స్థిరంగా ఉండే ప్రాంతాల్లోనే ఈ మొక్కలు పెరుగుతాయి. ప్రస్తుతం ప్రపంచంలో తయారవుతున్న మొత్తం చాక్లెట్ ముడిపదార్థంలో సగానికిపైగా పశ్చిమాఫ్రికాలోని ఐవరీకోస్ట్, ఘనా దేశాల నుంచే వస్తోంది. అయితే, నానాటికీ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా.. 2050 కల్లా ఈ దేశాల్లోనూ కకావో మొక్కలు పెరిగే అనుకూల పరిస్థితులు గణనీయంగా క్షీణిస్తాయని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. దీంతో చాక్లెట్ అంతర్థానమయ్యే ముప్పు ందని హెచ్చరించారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకుగాను.. వాతావరణ సవాళ్లను అధిగమించేలా కకావో మొక్కల్లో జన్యుపరమైన మార్పులు తెచ్చే దిశగా శాస్త్రవేత్తలు కృషిచేస్తున్నారు.

రంజీ ట్రోఫీ ప్రైజ్‌మనీ ఎంత?



చంద్రకాంత్ పండిట్

ఇండోర్: విదర్భ.. రంజీ ట్రోఫీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదు.. చివరికి ఆ జట్టు ఆటగాళ్లు కూడా అనుకుని ఉండరు. కానీ ఒకే ఒక్కడు నమ్మాడు. సీజన్ ఆరంభానికి ముందే అసలు రంజీ ట్రోఫీ ప్రైజ్‌మనీ ఎంత? గెలిస్తే ఏం చేయాలి? లాంటి అంచనాలు కూడా వేశాడు.అతనే విదర్భ కోచ్ చంద్రకాంత్ పండిట్. ఈ విషయాన్ని విదర్భ క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు ప్రశాంత్ వైద్య చెప్పాడు. "గత సీజన్లో చంద్రకాంత్ పండిట్ విదర్భ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ సీజన్ ఆరంభం అయ్యే ముందు అతను నా దగ్గరకొచ్చి ప్రైజ్‌మనీ ఎంత అన్నాడు. అతను దేని గురించి మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు.అప్పుడు మళ్లీ అడిగాడు.. రంజీ ట్రోఫీ ప్రైజ్‌మనీ ఎంత అని? గెలిస్తే మనం ఏం చేయాలి అన్నాడు. ఆశ్చర్యపోయాను.. అతని ఆత్మవిశ్వాసం చూసి. సీజనే ప్రారంభం కాలేదు.. అతను ట్రోఫీ గెలవడం గురించి ఆలోచించాడు. అప్పుడే విదర్భ అద్భుతం చేస్తుందని అనిపించింది" అని వైద్య చెప్పాడు.

పాక్ గేమ్ ఇక చెల్లదు!



వాషింగ్టన్: ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ ఏళ్లుగా డబుల్ గేమ్ ఆడుతోందని, పాక్ తన వైఖరి మార్చుకోకపోవడం వల్లే.. ఆ దేశానికి ఇవ్వాలని భావించిన 255 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని నిలిపివేశామని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి నిక్కీ హెలీ స్పష్టం చేశారు. 'పాకిస్థాన్‌కు 255 మిలియన్ డాలర్ల ఆర్థిక సహకారాన్ని అమెరికా నిలిపివేసింది. ఇందుకు కారణాలు సుస్పష్టం. పాకిస్థాన్ ఏళ్లుగా డబుల్ గేమ్ ఆడుతోంది' అని ఆమె అన్నారు.ఉగ్రవాదానికి ఆశ్రయమిస్తూ.. మద్దతుగా నిలుస్తుండటంతోనే పాకిస్థాన్‌కు పూర్తిస్థాయిలో నిధులు నిలిపేయాలన్న తీవ్ర నిర్ణయానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చారని తెలిపారు. 'కొన్ని సందర్భాల్లో పాకిస్థాన్ మాతో కలిసి పనిచేసింది. అదే సమయంలో అఫ్గనిస్థాన్‌లో మాపై దాడులు చేస్తున్న ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోంది. పాక్ ఆడుతున్న ఈ గేమ్ మాకు ఆమోదయోగ్యం కాదు. ఉగ్రవాదంపై పోరులో పాక్ నుంచి ఎక్కువ సహకారాన్ని ఆశిస్తున్నాం' అని ఆమె తెలిపారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో అఫ్గాన్‌లో తమకు ఏమాత్రం సహాయం చేయడం లేదని మండిపడుతూ.. తాజాగా అధ్యక్షుడు ట్రంప్ పాక్‌కు అందజేసే సహాయ నిధులను పూర్తిగా నిలిపేసిన సంగతి తెలిసిందే

నా పేరు ఖాన్.. నేను ఉగ్రవాదిని కాదు!



ఇస్లామాబాద్: ఒకప్పటి క్రికెటర్, పాకిస్థాన్ తెహ్రీక్ ఈ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ బాలీవుడ్‌ను స్ఫూర్తిగా తీసుకొని చెప్పిన డైలాగ్ ఇది. 2014లో పాకిస్థాన్ టెలివిజన్ (పీ టీవీ) ప్రధాన కార్యాలయంపై దాడుల కేసులో ఇమ్రాన్‌ఖాన్ మంగళవారం బెయిల్ వచ్చింది. ఈ సందర్భంగా బాలీవుడ్ సినిమా 'మై నేమ్ ఈజ్ ఖాన్' సినిమాలోని ప్రముఖ డైలాగ్ 'మై నేమ్ ఈజ్ ఖాన్.. ఐ యామ్ నాట్ టెర్రరిస్ట్ (నా పేరు ఖాన్.. నేను ఉగ్రవాదిని కాదు)ను ఇమ్రాన్ ఖాన్ ఉటంకించారు.'నాపేరు ఖాన్, నేను ఉగ్రవాదిని కాదు. నేను సత్యవాదిని, మంచి వ్యక్తిని అని సుప్రీంకోర్టు పేర్కొంది' అని ఇమ్రాన్ ఖాన్ ట్వీట్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ అభ్యర్థనను ఇస్లామాబాద్‌లోని ఉగ్రవాద నిరోధక కోర్టు (ఏటీసీ) ఆమోదించింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఇమ్రాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాను ఎదుర్కొన్న కోర్టు విచారణలో షరీఫ్ సగం కూడా ఎదుర్కోలేదని, తన జీవితంలో ఎవరి సొమ్మును దోచుకోలేదని ఇమ్రాన్ అన్నారు.

గోధుమ పంటపై నాసా కుస్తీ



ప్రత్యేక ప్రతినిధి : అంతరిక్షంలో గోధుమ పంటను పండించడానికి నాసా ప్రయోగాలు చేస్తోంది. దాని కోసం ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు 'స్పీడ్ బ్రీడింగ్' పద్ధతిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల పంట మూడు రెట్లు వేగంగా పెరుగుతుంది.గోధుమపంటపై నిరంతరం వెలుతురును ప్రసరించడం వల్ల త్వరగా పెరగడానికి, అలాగే త్వరగా పంట చేతికి వచ్చేందుకు అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.'భూమిపై మొక్కలు పెరగడానికి నాసా ఉపయోగించే పద్ధతినే మేము పాటించాము. దాని వలనే జన్యుపరమైన వేగం పెరుగుతుంది అని ఆస్ట్రేలియాలోని క్వీన్స్ విశ్వవిద్యాలయ పరిశోధక శాస్త్రవేత్త లీ హీకీ తెలిపారు.ముందుగా ఈ పరిశోధనల కోసం ఆరు తరాల గోధుమ, బార్లీ పంటల పై ప్రయోగాలు చేశామన్నారు. ఈ పంటలపై గాజు గదుల్లో ప్రయోగాలు చేస్తున్నామన్నారు. వాతావరణంలో జరిగే మార్పులకు అనుగుణంగా పంటల పెంపకం అనేది జరుగుతుందన్నారు. అన్నింటిని తట్టుకుని నిలిచే విధంగా వీటిని రూపొందిస్తున్నామన్నారు. 2050 సంవత్సరానికి భూమి మీద దాదాపు 60 నుంచి 80 శాతం ఎక్కువ ఆహారాన్ని తొమ్మిది బిలియన్ల మందికి అందించాల్సిన అవసరం ఉంది.దీంతో పంటల ఉత్పాదకతను పెంచవలసిన అవసరం ఉంది. డో అగ్రో సైన్సెస్‌తో భాగస్వామ్యం ఏర్పరచుకుని 'డీ ఫెరడే' రకాన్ని తయారు చేసినట్లు లీ తెలిపారు.డీ ఫెరడే అనేది అధిక ప్రొటీన్లు కలిగి ఉన్న తృణధాన్యం. దీనిలో గోధుమ కూడా కలిసి ఉండటం వల్ల ఎక్కువ పోషకాలు కలిగి ఉంటుందని తెలిపారు. స్పీడ్ బ్రీడింగ్ పద్ధతిని ఉపయోగించి అనేక రకాల పంటలను పండించవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు

ఇంత చెత్త రేటింగ్ ఎప్పుడూ లేదు



మెల్‌బోర్న్: అనుకున్నదే అయింది.. ఇటీవల ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు తయారుచేసిన నాసిరకం పిచ్‌పై ఐసీసీ వివరణ కోరింది. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ఓ టెస్టు మైదానం చెత్త రేటింగ్ మూటగట్టుకుంది. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆతిథ్య ఆసీస్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ ప్రతిష్ఠాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్(ఎంసీజీ)లో జరిగింది. బాక్సింగ్ డే రోజున ఆరంభమైన ఈ టెస్టుకు నాణ్యతలేని పిచ్ సిద్ధం చేయడంపై ఆటగాళ్లు, వ్యాఖ్యాతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 327, రెండో ఇన్నింగ్స్‌లో 263/4 డిక్లేర్డ్, ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 491 పరుగులు చేసింది. ఐదు రోజుల ఆటలో పిచ్‌లో ఎలాంటి మార్పు రాలేదు.

బ్యాట్, బంతికి మధ్య ఎలాంటి ఆధిపత్య పోరు జరగకపోగా.. బ్యాట్స్‌మెన్, బౌలర్ల మధ్య పోటీకి సమతూకం పాటించలేదని నివేదికలో పేర్కొన్నారు.

దీనిపై విచారణ జరిపిన అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మ్యాచ్ రిఫరీ రంజన్ మదుగాలె పిచ్‌కు చెత్తరేటింగ్ ఇస్తూ ఐసీసీకి నివేదిక సమర్పించాడు. ఆస్ట్రేలియా ఆతిథ్యమిచ్చిన టెస్టు మ్యాచ్‌ల్లో ఓ మైదానం పేలవ రేటింగ్‌ను ఎదుర్కోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

రెండు వారాల్లో వివరణ..

రిఫరీ ఇచ్చిన నివేదికపై ఆమోదం తెలిపే ముందు తమకు సమగ్ర నివేదికతో కూడిన వివరణ ఇవ్వాల్సిందిగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డుకు ఐసీసీ రెండు వారాల గడువు విధించింది.

తాజ్‌మహల్ సందర్శనకు ఆంక్షలు



న్యూఢిల్లీ: తాజ్ మహల్‌ను సందర్శించే భారతీయ పర్యాటకుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితి విధించింది. రోజుకు 40 వేల మంది భారతీయ పర్యాటకులు మాత్రమే ఇకపై తాజ్‌ను వీక్షించనున్నారు. అయితే విదేశీ పర్యాటకుల సంఖ్యపై పరిమితి విధించలేదు. కేంద్ర పర్యాటక శాఖ తీసుకున్న ఈ తాజా నిర్ణయం ఈనెల 20 నుంచి అమల్లోకి రానుంది.తాజ్ మహల్ పరిరక్షణ గురించి పారా మిలటరీ, ఏఎస్ఐ, ఇతర ఉన్నతాధికారులతో కేంద్ర పర్యాటక శాఖ చర్చలు జరిపింది. చర్చల అనంతరం భారతీయ సందర్శకుల సంఖ్యపై పరిమితి విధించాలని పర్యాటక శాఖ నిర్ణయం తీసుకుంది. తాజ్‌ను వీక్షించే టూరిస్టుల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరిగిపోతోంది. దీంతో ఈ ప్రపంచ వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు, ఇతర రక్షణ చర్యలు తీసుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఇదిలావుండగా..ఎంట్రెన్స్ టిక్కెట్ ధరపైనా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా నిర్ణయం ప్రకారం 15 ఏళ్లలోపు చిన్నారులకు ప్రవేశం ఉచితం. అయితే ప్రతి ఒక్కరికీ టిక్కెట్ మాత్రం జారీ చేస్తారు. ఇలా రోజు 40 వేల టిక్కెట్లు మాత్రమే జారీ చేస్తారు. ముంతాజ్ సమాధిని దర్శించేందుకు మాత్రం ప్రత్యేకంగా రూ.100 టిక్కెట్ తీసుకోవాలి.

ట్రంప్ బటన్ ఇంకా పెద్దదట?

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఉత్తర కొరియా మీద విరుచుకుపడ్డారు. 'కిమ్ నీ టేబుల్ మీద ఉండే న్యూక్లియర్ బటన్ కన్నా పెద్దది, అంతకన్నా చాలా శక్తివంతమైన న్యూక్లియర్ బటన్ నా టేబుల్ మీద ఉంది' అది గుర్తుంచుకో అంటూ ట్రంప్ ట్వీట్ చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన నాటి నుంచి ఇరు దేశాల మధ్య మాటలయుద్ధం పతాక స్థాయికి చేరింది. అదే సమయంలో ఉత్తర కొరియా వరుస అణ్వస్త్ర పరీక్షలతో ప్రపంచాన్ని కంగారు పెట్టింది.ట్రంప్ ట్వీట్ వెలువడిన కొద్ది గంటల్లోనే..

అత్యంత శక్తివంతమైన ఖండాంతర క్షిపణిని (ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్) రూపొందించాలని సైంటిస్టులకు కిమ్ ఆదేశాలు జారీ చేసినట్టు వార్తలు వచ్చాయి. ఉత్తర కొరియా గత ఏడాది అణుబాంబులతోపాటు హైడ్రోజన్ బాంబును కూడా పరీక్షించింది. అమెరికా, దాని మిత్ర దేశాలు తమను భయపెడుతూ సైనిక విన్యాసాలు నిర్వహించినంత కాలం అణు కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటామని ఉత్తర కొరియా స్పష్టం చేసింది.

ఇదిలావుండగా.. కొత్త ఏడాదిని ఆహ్వానిస్తూ కిమ్ జాంగ్ ఉన్.. అమెరికాను తీవ్ర స్థాయిలో హెచ్చరించిన విషయం తెలిసిందే. తన టేబుల్ మీద ఎప్పుడూ ఒక బటన్ ఉంటుంది.. దానిని నొక్కితే అమెరికా బుగ్గిపాలే అంటూ హెచ్చరికలు జారీ చేశారు.

ఏ హాల్లో ఏ సినిమా

వీ మ్యాక్స్-1		ఒక్క క్షణం
వీ మ్యాక్స్-2		జవాన్
వీ మ్యాక్స్-3		2 కంట్రీస్
లీలామహల్	(2562480)	ప్రాజెక్ట్
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	హలో
శరత్	(2747151)	-----
జగదాంబ	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
రమాదేవి	(2564796)	FERDINAND
శారద	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం

కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	గృహం
వెంకటేశ్వర	(2565566)	హలో
గోకుల్	(2562482)	మిడిల్ క్లాస్ అబ్బాయి
పరమేశ్వరి	(2558186)	ప్రాజెక్ట్
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	ఒక్క క్షణం
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
నరసింహ	(2520974)	ఒక్క క్షణం
శ్రీ నరసింహ	(2520974)	2 కంట్రీస్
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		ఇఈ
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్‌ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		జవాన్
శ్రీకన్య స్క్రీన్	(2517976)	2 కంట్రీస్
శ్రీకన్య హెవెన్		మిడిల్ క్లాస్ అబ్బాయి
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్‌ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మీకాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 2		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 3		హలో
అనకాపల్లి		
షిర్డిసాయి	(324333)	సీత
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		ఒక్క క్షణం
సత్యనారాయణ		హలో
సత్యనారాయణ స్క్రీన్ 2		మళ్ళీరావా..
వెంకటేశ్వర (రామకృష్ణ)		ప్రాజెక్ట్
రామచంద్ర		2 కంట్రీస్

వన్డేల్లో 300 కొట్టేస్తా: రోహిత్

కేప్‌టౌన్: వన్డేల్లో త్రిశతకం సాధించడమెలాగో తనకు తెలుసని టీమిండియా డబుల్ సెంచరీల వీరుడు రోహిత్ శర్మ అన్నాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో మూడు టెస్టుల సిరీస్ కోసం జట్టుతో పాటు రోహిత్ అక్కడికి వెళ్లిన సంగతి తెలిసిందే. జనవరి ఐదున కేప్‌టౌన్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో సన్నాహక మ్యాచ్ రద్దు చేసుకున్న భారత్ నెట్స్‌లో అదనంగా నలుగురు పేసర్లతో కఠోరంగా సాధన చేస్తోంది.

త్రిశతకం చేయడం గురించి రోహిత్ నోరువిప్పాడు. 'నేను ఈడెన్‌లో 264 పరుగులు చేసిన తర్వాత నన్ను 300 గురించి అడిగారు. టీ20ల్లో శతకం చేసిన తర్వాత ద్విశతకం సాధించడం గురించి ప్రశ్నించారు. అయితే నేను వారిని రిలాక్స్ అవ్వాలని చెప్తున్నాను. 264కు 300కు తేడా కేవలం 36 పరుగులే. అది పెద్ద స్కోరేం కాదు కదా! నేను అప్పుడు దాన్నో చిన్న లక్ష్యంగా భావిస్తాను. ఆ పరుగులు ఎలా చేయాలో నాకు తెలుసు. ఐతే నేను వ్యక్తిగత రికార్డుల గురించి ఆలోచించను. మంచి పిచ్‌లో ఆడితే ప్రయోజనం ఉంటుంది. అదే సవాల్ విసిరే వికెట్‌పై ఆడితే తగినంత సమయం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ లాజిక్‌ను తెలుసుకున్నాను కాబట్టే నేను మూడు డబుల్ సెంచరీలు చేశాను. ఒక టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ 50 ఓవర్ల పాటు ఆడితే ట్రిపుల్ సెంచరీ చేయడం కష్టమేమీ కాదు' అని రోహిత్ అన్నాడు.గతేడాది బ్యాట్‌తో రోహిత్ అదరగొట్టాడు. కోహ్లి విశ్రాంతి నేపథ్యంలో జట్టు పగ్గాలు అందుకున్న అతడు సారథ్యం పరంగానూ తాను అత్యుత్తమం అని నిరూపించుకున్నాడు. మొహాలిలో శ్రీలంకతో రెండో వన్డేలో మూడో డబుల్ సెంచరీ చేశాడు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
గురువారం 4-1-2018



రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడిని నక్కపల్లి మండలం ఉపమాకలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజదీశ్వరరావు కలిసి అతనిని సత్కరించి నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట్ని రామకృష్ణ, పొలిమేర నాయుడు పాల్గొన్నారు.
(అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్)

క్రీడలతోనే ఉల్లాసం

పోర్టు డిప్యూటీ చైర్మన్ హరనాథ్





క్రీడలను ప్రారంభిస్తున్న పోర్టు డిప్యూటీ ఛైర్మన్ హరనాథ్


విశాఖసిటీ,న్యూస్‌లీడర్: క్రీడలతోనే మనిషికి ఉల్లాసం కలుగుతుందని, ఉద్యోగుల బాద్యతల నిర్వహణకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయాని విశాఖపోర్టుట్రస్టు చైర్మన్ పి.ఎల్.హరనాథ్ తెలిపారు. మేజర్‌పోర్టు స్పోర్ట్సు కంట్రోల్‌బోర్డు ఆద్వర్యంలో బుధవారం పోర్టుస్టేడియంలో క్రీడాపోటీలు ప్రారంభించారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన పోటీలు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దేశం లో వున్న 11ప్రధానపోర్టుల ఆద్వర్యంలో ప్రతిసంవత్సరం వివిదరకాల పోటీలు నిర్వహించి గెలు పొందినవారికి మెడల్స్,షీల్డులు బహూకరిస్తామన్నారు. దీనిలో బాగంగా 2018 లో విశాఖపోర్టు ఆద్వర్యలో ఈనెల 3వతేదీ నుంచి 5వ తేదీ వరకూ మూడు రోజులపాటు కేరమ్స్, చెస్,టేబుల్‌టెన్నీస్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 45సంవత్సరాల వయస్సులోపు వారిని మెన్ కేటగిరీగా,పైబడినవారిని వెటరన్ కేటగిరిగా విభజించి ఈపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముగింపు కార్యక్రమానికి పోర్టుచైర్మన్ కృష్ణబాబు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వీపీటీ సెక్రటరీ సి హరిచందన్,సిఎమ్ఈ వర్కింగ్ ప్రెసిడెంట్ పివివిపి హరిహరరావు, పీఓ మెంబర్ టి వేణు గోపాల్ అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



మలేషియా తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కడి తెలుగు వారు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.దీనిలో భాగంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్. కాంతారావు ఆకు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు ఆచారం ప్రకారం అరటి ఆకులో సాంప్రదాయ వంటలను వడ్డించి విందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకు నాయుడు కార్యక్రమానికి హాజరైన తెలుగువారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.
– న్యూస్‌లీడర్, మలేషియా

పెళ్లి గురించి ప్రభాస్ క్లారిటీ

బాహుబలి తర్వాత ఇంటర్నేషనల్ స్టార్ అయిపోయిన ప్రభాస్ గురించి తెలియని సినిమా ప్రేమికులు ఇండియాలో లేరు అంటే అతిశయోక్తి కాదు. ఆ సినిమా వల్ల డార్లింగ్ ప్రభాస్ ఒక బ్రాండ్ లా మారిపోయాడు. ప్రస్తుతం యాక్షన్ ఎంటర్టైనర్ సాహో షూటింగ్ లో ఉన్న ప్రభాస్ ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో తన పెళ్లి గురించి పూర్తిగా ఓపెన్ అయిపోయాడు. తనకు అనుష్కకు పెళ్లి జరగబోతోం దని కొన్ని మీడియా ఛానల్స్ – వెబ్ సైట్స్ లో చూశానని – అలాంటి పుకార్లు ఎలా ప్రచారం చేస్తారో తనకు అర్థం కావడం లేదని తాను అనుష్క గొప్ప స్నేహితులమే తప్ప పెళ్లి చేసుకునే ఉద్దేశమే లేదని కుండ బద్దలు కొట్టేసాడు. ఒక జంట వరసగా సినిమాల్లో నటించి బయట సన్నిహితంగా మెలిగినప్పుడు ఇలాంటి ప్రచారం జరగడం సహజమన్న ప్రభాస్ ఈ సంవత్సరం కూడా తన పెళ్లి లేదని తేల్చేసాడు. ప్రభాస్ పెళ్లి గురించి గత రెండు మూడు నెలలుగా అదే పనిగా సర్కులేట్ అవుతున్న న్యూస్ పట్ల ప్రభాస్ స్పందించి మంచి పనే చేసాడు. ఎవరినైనా ప్రేమిస్తున్నాడా అనే ప్రశ్నకు మాత్రం సూటిగా సమాధానం ఇవ్వలేదు. ఏదైనా ఉంటే తానే చెప్పేవాడిని అని లేని గర్ల్ ఫ్రెండ్ ని ఎక్కడి నుంచి తెమ్మంటారు అని ప్రభాస్ ప్రశ్నించడం విశేషం.



ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సహం

జాతీయస్థాయి పోటీల్లో ఏపీ జట్లు విజకేతనం



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: రాష్ట్రంలో ప్రతిభ పాటవాలు ప్రదర్శించే క్రీడాకారులుకు ప్రభుత్వ పరంగా అవసరమైన ప్రోత్సహం అందిస్తామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటాశ్రీనువాసురావు అన్నారు. జాతీయ స్థాయి టార్గెట్ బాల్ విజేతలను బుధవారం మంత్రి గంటా శ్రీనువాసురావు అభినందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టార్గెట్ బాల బాలుర, బాలికల జట్ల వరుసగా విజయాలు సాధించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ టార్గెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ లు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు సార్లు రాష్ట్ర జట్లు విజయం సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. క్రీడాకారుల ప్రతిభా పాటవాలను ప్రభుత్వం గుర్తించే విధంగా కృషి చేస్తామన్నారు.విశాఖ వేదిక గా త్వరలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
గురువారం 4-1-2018

శ్రీగౌరీ పీఏసీఎస్‌లో దుస్తులు అమ్మకం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం శ్రీగౌరీ పీఏసీఎస్ (రైతు సంఘం బ్యాంక్)లో సంక్రాంతి సందర్భంగా ఈ నెల 3నుంచి దుస్తులు అమ్ముతున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షులు కర్రి మహాలక్ష్మినాయుడు, కార్యదర్శి బి.త్రిమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పీఏసీఎస్‌లో కాటన్ చీరలు, పంచెలసాపులు, దుప్పట్లు, తువ్వాళ్లు, లుంగీలు అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సభ్యులు, సభ్యేతరులు వినియోగించుకోవాలని వారు తెలిపారు.

నాలుగేళ్లలో రూ.113 కోట్ల అభివృద్ధి



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
తాను అధికారం చేపట్టిన 4 ఏళ్లలో జీవీఎంసీ పరిధిలో 113 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని వేల్పులవీధిలో నిర్వహించిన 5వ జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలవలె కాకుండా ప్రజలకు పారదర్శకంగా పాలన అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వారియొక్క పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. టీడీపీ పాలనలో దళారి వ్యవస్థకు తావులేదని గత ప్రభుత్వాలు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేస్తే లంచాలు తీసుకొనేవారని ఆరోపించారు. మహిళలకు పురుషులతోపాటు సమానంగా ఆస్తిహక్కును కల్పించిన ఘనత స్వర్గీయ అన్న ఎన్టీఆర్‌దే అన్నారు. మహిళలు ఆర్థికంగా పురుషులతోపాటు సమానంగా ఎదగాలని సీఎం చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను స్థాపించారన్నారు. 750కోట్లు వడ్డీలేని రుణాలు ఈ ఏడాది డ్వాక్రా గ్రూపులకు అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణ పరిధిలో పేదరిక నిర్మూలనలో భాగంగా 750 కుట్టుమిషన్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్‌కు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టణంలో ఇళ్లు కావాలని 3వేల దరఖాస్తులు వస్తే, అనకాపల్లి పట్టణానికి సీఎం చంద్రబాబు 7వేల ఇళ్లను మంజూరు చేశారని పార్టీలకు అతీతంగా ఇళ్లు అందిస్తామని ఎమ్మెల్యే పీలా అన్నారు. అనంతరం బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 8 గ్రూపులకు 45 వేల రూపాయల చొప్పున ఆయన చేతులమీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ, ఈఈ ఉదయ్‌కుమార్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ కె.సత్యవతి, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల వెంకటరావు, టీపీఆర్‌వో రజని, బ్రాహ్మణ సంక్షేమ సంఘ ప్రతినిధులు రమణమూర్తి, మల్లిఖార్జునరావు, సతీష్, మాధవాచార్యులు, బుచ్చిబాబు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి మండలంలో... మండలంలోని శంకరం, గొలగాం, సత్యనారాయణపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ శంకరం గ్రామం దత్తత గ్రామంగా తీసుకుంటున్నానన్నారు. ప్రత్యేక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పరదేశమ్మ గుడి సమీపంలో 100 మందికి ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంటనష్టం వాటిల్లినవాటికి 4.96 లక్షలు శంకరం గ్రామానికి పంటనష్టం ఇచ్చామన్నారు. అలాగే సర్పంచ్ కరణం లక్ష్మీశ్యామల ఆధ్వర్యంలో గ్రామానికి 4.5కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అలాగే 6కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించామన్నారు. అర్హులైన వారందరికీ పింఛను, రేషన్‌కార్డులు



శంకరం డ్వాక్రా ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీలా

అందిస్తున్నామన్నారు. గతంలో రోడ్లు వేసాం త్వరలో మురికినీటి కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీలు పోషకాహార స్టాల్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి శోభ, వ్యవసాయశాఖ జేడీ శివప్రసాద్, జన్మభూమి ప్రత్యేకాధికారి సూర్యచంద్రరావు, ఐసీడీపీవో కేఎల్ఆర్‌కే కుమారి, సర్పంచ్ చీకటి రాంబాబు, ఎంపీడీవో బీవీ రమణ, తహసీల్దార్ బి.సత్యనారాయణ, ఈవోఆర్‌డీ అప్పలరాజు, డీటీ శ్రీరామమూర్తి, కొణతాల శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు తోట సూరిబాబు, జి.కనకరాజు, కరణం రామలక్ష్మి, తోట జ్యోతి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే గురువారం కోడూరు, సీహెచ్ అగ్రహారం, కొండుపాలెం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించనున్నారు.

అలరించిన శ్రీ కృష్ణలీలలు నాటక ప్రదర్శన



నాటక ప్రదర్శనలు ప్రారంభిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్:
మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినంను పురస్కరించుకొని మునగపాకలో మంగళవారం రాత్రి ప్రదర్శించిన ప్రఖ్యాతిగాంచిన సురభివారి శ్రీ కృష్ణ లీలలు నాటకం అందరినీ అలరించింది. ముందుగా ఈ ప్రదర్శనలు అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మినారాయణ(పెదబాబు), చీడీకాడ జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి, కొణతాల రఘునాథ్‌లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కొణతాల జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఇక్కడ ఇటువంటి మంచి నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. భారీ సెట్టింగ్‌లతో ప్రదర్శించిన నాటకాన్ని చేసేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో కళాభిమానులు విచ్చేసి తిలకించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పెంటకోట రమణబాబు, రైతు సంఘం కార్యదర్శి ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, ఉత్తరాంధ్ర సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు కాండ్రేగుల చందు, మాజీ సర్పంచ్ నేమాల పూర్ణ శంకరరావు, కేఎం నాయుడు, డీవీ కృష్ణారావు, మళ్ల సత్యనారాయణ, పెంటకోట రాము, వెంకటేశ్వర నాట్యమండలి అధ్యక్షులు ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



శ్రీ కృష్ణ లీలలు నాటకంలోని దృశ్యం

7 నుంచి క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీల కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
మండలంలోని గోపాలపురం గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుంచి అనకాపల్లి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండలశాఖ అధ్యక్షుడు, సర్పంచ్ గొర్లి సూరిబాబు తెలిపారు. ఈ మేరకు పోటీలకు సంబంధించిన కరపత్రాలను అనకాపల్లిలోగల పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, మందపాటి జానకీరామరాజు, మళ్ల బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, దంతులూరి శ్రీధర్‌రాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, పీడీ గాంధీ, కరక సోమునాయుడు పాల్గొన్నారు.

7న విద్యార్థులకు లేఖారచన పోటీలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
47వ యూనివర్శల్ పోస్టల్ యూనియన్ లేఖారచన పోటీలు ఈ నెల 7వ తేదీన ఆదివారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు అనకాపల్లి ప్రధాన తపాలా కార్యాలయంలో జరుగుతుందని అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.ఎల్.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మనుష్యుల మధ్య ఆత్మీయతలను పెంచే ఉత్తరాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో తపాలాశాఖ ఈ పోటీలను నిర్వహిస్తుందని కె.ఎల్.నాయుడు తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి 15సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులంతా ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. "నీవు కాలంతో ప్రయాణిస్తున్న ఉత్తరంగా ఊహించుకొని నీ పాఠకులకు ఏం సందేశమిస్తావు" అనే అంశంపై వెయ్యి పదాలకు మించకుండా తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో ఏదొక భాషలో లేఖ రాయాల్సి ఉందని నాయుడు తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈ నెల ఐదవ తేదీలోగా దరఖాస్తు ఫారంకు రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు జతపరచి వయస్సు ధృవీకరణ పత్రంతో పాటు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు అనకాపల్లి - 531001కు అందజేయాలన్నారు. వివరాలకు 08924 - 232318గాని, 9440372307కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

465 జీవోపై హర్షం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 465ను జారీ చేయడంపై బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (బీహెచ్ఎంపీఏ) హర్షం వ్యక్తం చేసింది.అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పదిలం బెన్నబాబు వడ్డాదిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు ఏడాది పాటు శిక్షణ ఉంటుందని, అనంతరం వారు ప్రాథమిక వైద్యశాలలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వామనమూర్తి, సభ్యులు నీలా ప్రసాద్,ఎస్.శ్రీరామచంద్రమూర్తి, బెన్నాబత్తుల శ్రీరామమూర్తి (పెంటబాబు), దండి రవి, సూకరాజు, బి.రమణబాబు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని 23వార్డులో బెన్నాబత్తుల బ్రహ్మాజీకి బ్లడ్ క్యాన్సర్ వైద్య పరీక్షలు నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ (ఎల్‌వోసీ) నిధుల నుంచి రెండు లక్షల 50వేలు చెక్కును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతులమీదుగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎంవీ సూర్యకళ, తహశీల్దార్ సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళీ, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిని విజయవంతం చేయాలి

తుమ్మపాల, న్యూస్‌లీడర్: అందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ నెల 11వ తేదీన తుమ్మపాల గ్రామంలో జరిగే జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని విజయచేయాలని సర్పంచ్ చదరం మహాలక్ష్మినాయుడు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన పలుశాఖలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలువారు సమన్వయంతో పనిచేసి జన్మభూమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల రెండు నుంచి పదవ తేదీ వరకు ప్రతీ రోజు శాఖలవారీగా ప్రతీవార్డు సందర్శించి ప్రజలకు వీటిపై అవగాహన కల్పించి వారి సమస్యలను తెలుసుకోవాలని అధికారుల బృందం, వార్డు మెంబర్లకు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ప్రతీ రోజు ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రజల సమస్యలపై వివరణ తీసుకొని అదే రోజు మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో జరిగే టెలీకాన్ఫరెన్సు ద్వారా ప్రజలకు వివరించాలని తెలిపారు. అంతేకాక ఆరోగ్య, విద్య, ఇరిగేషన్, అగ్రికల్చర్, స్వచ్ఛభారత్ మిషన్, మౌలిక వసతులు, గ్రామ అభివృద్ధిపై సమీక్ష, విజన్ 2020, గ్రామాలలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశాలు జరుగుతాయని, వీటిలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు, భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు మెంబర్ దేవర వెంకట అప్పారావు, కంకణాల ఆదిమూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సెక్రటరీ వడ్డాది ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచండి



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని కేజేపురం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన కొంత మంది చెత్తను వేయడంతో పాఠశాల విద్యార్థులు స్కూలు కమిటీ ఛైర్మన్ అళ్ల సంతోష్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏసుదాసు ఆధ్వర్యంలో విద్యార్థులు మూడు వందల మంది బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూలు కమిటీ ఛైర్మన్ అళ్ల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో చెత్తను వేయడం మంచి పద్ధతేనా అని ప్రశ్నించారు. దీని కారణంగా విద్యార్థులు అనారోగ్యం పాలై అవకాశం ఉందన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కోరుతున్నారు.

దళిత మహిళలలకు రక్షణ ఏది?

ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు మంగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మంగరాజు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: విశాఖ జిల్లా పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెం గ్రామంలో జరిగిన ఎస్సీ మహిళ భూమి దురాక్రమణ వ్యవహారంలో జరిగిన సంఘటన మరువకముందే నిన్న గిరిజన మహిళకు అన్యాయం జరగడం క్షమించరాని విషయమని ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు కట్టమూరి మంగరాజు అన్నారు. సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ మహిళలకు అన్యాయం జరగకుండా అటు ప్రభుత్వం, ఆయా సామాజిక వర్గంకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలని ఆయన కోరారు. బాధ్యులపై తక్షణమే తగు చర్యలు తీసుకొనేలా కార్యక్రమాన్ని రూపొందించుటకు నడుంబిగించాలని మంగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో కమల్, రవి, కొండలరావు, అప్పారావు, కనకరాజు, చిన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

ట్రస్టు ఛైర్మన్ శ్రీరామచంద్రమూర్తి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
రామచంద్ర ఛారిటబుల్ ట్రస్టును 1990లో ప్రారంభించి అప్పటి నుంచి ఇప్పటి వరకు సమాజహిత సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ట్రస్టు ఛైర్మన్ శరగడం శ్రీరామచంద్రమూర్తి అన్నారు. బుధవారం వేల్పుల వీధిలోగల శ్రీ సీతారామ కళ్యాణమండపంలో రామచంద్ర ఛారిటబుల్ ట్రస్టుద్వారా పేదలకు సంక్రాంతి కానుకగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు హితోధికంగా ప్రోత్సాహం అందిస్తూ వాలీబాల్, చెస్ మరియు ఇతర క్రీడలకు ఎంతో ప్రోత్సాహం కల్పించామన్నారు. అలాగే బ్లడ్ డొనేషన్, పేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, స్టడీ మెటీరియల్స్, ఆర్థికసాయం చేయడం జరిగిందన్నారు. గతంలో సంభవించిన వరదల సమయంలో వరద బాధితులను ఆదుకోవడం జరిగిందని వృద్ధాశ్రమం, అనాధశ్రమాలకు తనవంతు ప్రోత్సాహం 22 ఏళ్లుగా చేపట్టడం జరిగిందన్నారు. తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలో కొంత సమాజసేవకు ఖర్చు చేయడం నా బాధ్యతగా భావించి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రామచంద్రమూర్తి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడిమిశెట్టి రాంజీ మాట్లాడుతూ రామచంద్రమూర్తి తనకుచాలా మంచి మిత్రుడని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని ఆయన అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పేదలకు చీరలను పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని రాంజీ అన్నారు. వేల్పులవీధి పెద్దలు నల్లల దేముళ్ళ, దొమరౌతు రామారావు, కూర్మారావులు మాట్లాడుతూ మా ప్రాంతంలో తన వ్యాపారాన్ని 25 ఏళ్ల క్రితం ప్రారంభించడం జరిగిందని అప్పటి నుంచి ఇప్పటి వరకు వేల్పులవీధి ప్రాంతంలో ఎటువంటి కార్యక్రమాలు జరిగిన రామచంద్రమూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ మాకు అందిస్తూ ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఆర్గనైజింగ్ సెక్రటరీ పీలా నాగశ్రీను, మళ్ల చంద్రశేఖర్, జార్జి క్లబ్ మాజీ అధ్యక్షులు ఇందల సూరిబాబు, ముత్తా ఈశ్వరరావు, ఉగ్గిన అప్పారావు, ముత్తా శ్రీను, గుమ్మాల నాగేశ్వరరావు, గరికి వెంకటరావు, ఎం.చలపతి, సత్తిబాబు పాల్గొన్నారు.




పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ట్రస్టు ఛైర్మన్ రామచంద్రమూర్తి

మనిషికీ, పశువుకీ ఒకే చోట వైద్యం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని శంకరం గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఒక వింత చోటు చేసుకుంది. అధికారుల నిర్లక్ష్య వైఖరికి, బాధ్యతా రహితమైన విధి నిర్వహణకు అద్దం పట్టింది. జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో ప్రజలకు ఉపయోగపడే వైద్య శిబిరాలతో పాటుగా, పశు వ్యాధి నిర్ధారణ కోసం కూడా శిబిరాలను నిర్వహించాలని సూచించింది. కానీ ఈ గ్రామంలో మాత్రం అధికారులు పశువులకు, మనుషులకు కలిపి ఒకే శిబిరం ఏర్పాటు చేశారు. రెండు టేబుళ్లను మనుషుల కోసం, మరో రెండు టేబుళ్లను పశువుల కోసం కేటాయించారు. తద్వారా వారు ఏం సందేశం ఇవ్వాలనుకున్నారో గానీ సదరు ఏర్పాట్లు ప్రభుత్వం పరువు తీసేశాయి. పశువులు,మనుషులు పక్కపక్కనే క్యూలో నిల్చుని తనిఖీలు చేయించుకోవడం ఎలా సాధ్యపడుతుందని అధికారులు అలా ఏర్పాటు చేశారో అర్థం కావడం లేదు.అలాగే ఈ శిబిరాలను అధికారులు మొక్కుబడి తంతుగా నిర్వహిస్తున్నార నడానికి కూడా ఇదో ఉదాహరణ. ఏమైనప్పటికీ ఈ ఏర్పాట్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బూడి

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం మాడుగులలో బుధవారం ఉదయం మహాత్మ గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మాడుగుల ఉప సర్పంచ్ వేమవరపు వెంకటరమణ, మద్రాసు కృష్ణ, టీబీఎస్ శర్మ, శ్రీనాథు శ్రీనివాసరావు సహకారంతో డాక్టర్ శ్రీనివాస్ స్థలంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి జనం తరలివచ్చి ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, సర్పంచ్ దంగేటి సూర్యారావు, పెదబాబు, గొల్లవిల్లి సంజీవరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కొట్యాడ భాస్కరరావు, బసవ పరమేష్, కనిశెట్టి నగేష్, భీమరశెట్టి పైడియ్యనాయుడు, దండి సన్యాసయ్య దొర పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం

ఛైర్‌పర్సన్ రమాకుమారి



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రమాకుమారి

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
పేద ప్రజలకు శతశాతం సంక్షేమ ఫలాలు అందించడమే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని ఎలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో తెరువుపల్లి, కట్టుపాలెం, సోమలింగపాలెం గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలతో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు వందశాతం సంక్షేమ ఫలాలు నేరుగా అందించేందుకే జన్మభూమి - మా ఊరు పేరుతో ప్రజల ముందుకే అధికారులను రప్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, తెరువుపల్లి కౌన్సిలర్ పిళ్లా హైమావతి, కట్టుపాలెం కౌన్సిలర్ పందూరి శ్రీను, సోమలింగపాలెం కౌన్సిలర్ యల్లపు గోపీ, మున్సిపల్ అధికారులు రమేష్, ప్రకాష్, పట్నాయక్, టీడీపీ నాయకులు పిళ్లా గంగాధర్, పిళ్లా సత్యనారాయణ, గళ్లా నూకునాయుడు, యల్లపు పరుసునాయుడు, యల్లపు పరమేష్, పొలమరశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నర్సీపట్నం మండలంలో ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను పురస్కరించుకుని ధర్మసాగరం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్ హఫీజ్ డిఆర్ డిఏ పిడి సత్య సాయి శ్రీనివాస్ డ్వామాపిడి కల్యాణచక్రవర్తి ఆర్డీవో కె సూర్యారావు, తహశీల్దార్ వీవీ రమణ,గ్రామ సర్పంచ్ రమణమ్మ పాల్గొన్నారు.
-న్యూస్‌లీడర్, నర్సీపట్నం

కేరళలో కుంగ్‌ఫూ ఖడ్గ ప్రదర్శన

కశింకోట, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం కశింకోటకు చెందిన డ్రాగన్ టైగర్ సంస్థ శిక్షకులు డీవీవీ సత్యనారాయణ కేరళా రాష్ట్రంలో జరిగిన తైక్వాండో పోటీల్లో ప్రాచీన కుంగ్‌ఫూ ఖడ్గ కళా ప్రదర్శన ఇచ్చారు. కేరళా రాష్ట్రం కానూరు జిల్లా పయ్యనూర్ పట్టణం రంజీవర్ స్టేడియంలో డిసెంబరు 27 నుంచి 29వరకు జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో సత్యనారాయణ ప్రదర్శనిచ్చి అందరి ప్రశంసలు పొందారు. ఈ మేరక కేరళా రాష్ట్ర మంత్రి శ్రీకృష్ణన్ చేతులమీదుగా జ్ఞాపిక అందుకున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



సావిత్రిపూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కశింకోట, న్యూస్‌లీడర్:
మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని పురస్కరించుకొని కశింకోట బాలికల పాఠశాలలో యువత మేలుకో స్వచ్ఛంద సంస్థ సహకారంతో కశింకోట హౌసింగు కాలనీకి చెందిన ది వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ పూలే - అంబేద్కర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పదవ తరగతి మెటీరియల్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథుగా విచ్చేసిన కశింకోట పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి సబ్ -ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు శశికళ, సంస్థ సభ్యులు ఎస్సీ చంద్రశేఖర్, పీఏ రాజు, ఫణీంద్ర సావిత్రిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి చేతులమీదుగా విద్యార్థులకు పదవ తరగతి మెటీరియల్ అందించి మాట్లాడుతూ సావిత్రిపూలేని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాగేష్, జగన్, లక్ష్మణ్, సన్నీ, నాని, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు చంద్రన్న పథకాలు పొందాలి

జన్మభూమి అధికారి నాగ పద్మారావు

నక్కపల్లి, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న పథకాలను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని జన్మభూమి అధికారి నాగ పద్మారావు అన్నారు. బుధవారం మండలంలోని దేవవరం, రేబాక, బంగారమ్మపేట, డొంకాడ, రమణయ్యపేట గ్రామాలలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారమ్మపేటలో జరిగిన జన్మభూమిలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జన్మభూమి అధికారి నాగ పద్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలందరికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రతీ కుటుంబం వీటిని పొందాలన్నారు. గ్రామాలలో ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. దేవవరంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, రేబాకలో తహశీల్దార్ రాణీ అమ్మాజీ ఈ జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డులకు, పింఛన్లకు సంబంధించి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవర సత్యనారాయణ, ఎంపీపీ లావణ్య, వైస్ ఎంపీపీ వై.రమణ, మండల సలహాదారుడు కె.బాబ్జీరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని సత్యవరం, గాదిరాయి, సాగరం, జంపెన గ్రామాలలో బుధవారం తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కె.శైలజ పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని శైలజ అన్నారు. ప్రతీ గ్రామంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాగరం సర్పంచ్ బుద్దాల రమణ గ్రామంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, వాటిని పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓంద్రు గంగమ్మ, ఎంపీటీసీ ముప్పల రాజేశ్వరి, ఉప సర్పంచ్ జి.దేముడుబాబు, ముప్పల రమణబాబు, పంచాయతీ కార్యదర్శి పీఎల్ సతీష్‌కుమార్, వెలుగు సీసీ రాము, ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో చంద్రకళ, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయశాఖ, అంగన్వాడీ, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.